VISALAANDHRA VIJAYAWADA Phone No 376

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం A 193

700232

విశాలాంధ్ర

సంపుటి 5 ★ విజయవాడ గురువారం జూన్ 28, 1956 ★ సంచిక 75

బ్రిటన్ రక్షణవ్యయంలో కోత?

లండన్, జూన్ 27

బ్రిటన్ తన బడ్జెట్‌లో ముఖ్యంగా రక్షణవ్యయంలో పది లక్షల పౌండ్లు తగ్గించుకొంటుందని నిన్న రాత్రి ఖజానా మంత్రి మాక్మిలన్ చేసిన ప్రకటన శాసనోల్లంఘన ప్రధానులసమావేశం ప్రారంభ మవుతున్న ఈవారం పత్రికలన్నీ ప్రముఖంగా ప్రకటించాయి

హైదేస్ మేస్త్రీల ఉద్యోగాలు

కొన్ని భాయపరచడానికి ప్రభుత్వ యోచన

కర్నూలు, జూన్ 27

హైదేస్ మేస్త్రీలలో కొందరి ఉద్యోగాలను భాయపరుచే సమస్యను గురించి ప్రభుత్వం యోచిస్తున్నట్లు ప్రభుత్వ ప్రతి ధి ఒకరు నేడు పత్రికలవారికి తెలియపరిచారు

ప్రజాసోషలిస్టు-కమ్యూనిస్టుపార్టీలఎన్నికలఒప్పందానికి కృషి

శ్రీ జయప్రకాశ్, అశోకమెహతాగార్లతో శ్రీ అజయఘోష్ సంభాషణలు

కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక ప్రతి పక్షాలన్నిటిని ఐక్యంచేయడానికి సన్నాహం

న్యూఢిల్లీ, జూన్ 26

వచ్చే సాధారణ ఎన్నికలలో కాంగ్రెసుకో పోటీచేసే నిమిత్తం ప్రజాసోషలిస్టు - కమ్యూనిస్టు పార్టీలు ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోడానికి గల అవకాశాల పరిశీలనకు ఉభయపార్టీల నాయకులు ఇటీవల సంభాషణలు జరిపారు.

పరస్పర ఒప్పందాల ద్వారా ఎన్నికలలో అన్ని ప్రజాస్వామిక శక్తులను ఐక్యంచేయాలనే పాలఘాట్ మహాసభ తీర్మానాన్ననుసరించి కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీఅజయకుమార్ ఘోష్ ఈ సంభాషణలను ప్రారంభించారు

శ్రీ అజయ్‌ఘోష్, శ్రీ జయప్రకాశనారాయణ, శ్రీ అశోకమెహతా గార్లను విడివిడిగా కలుసుకున్నారు శ్రీ అశోకమెహతా ఈ సంభాషణలారంభంలో అమెరికా వెళ్ళేముందు శ్రీ అజయ్ ఘోష్ ఢిల్లీలో ఆయనను కలుసుకున్నారు

ఇటీవల జరిగిన బీహారు ఉపఎన్నిక సందర్భంలో శ్రీ అజయ ఘోష్ ఆరాష్ట్రానికి వెళ్ళినప్పుడు శ్రీ జయప్రకాశ్ నారాయణను కలుసుకొని సంభాషించారు.

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకులతో జరిపిన ఈ సంభాషణలనుగురించి శ్రీ అజయ్‌ఘోష్ ఈ నెల 23వ తేదీన జరుగనున్న కేంద్రకమిటీ సమావేశం ముందు ఉంచుతారు.

సంప్రతింపులు ఏమైనా జరిగాయా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ అజయఘోష్ సమాధానమిస్తూ, "బీహారు పర్యటన సందర్భంలో నేను శ్రీ జయప్రకాశ్‌ను కలుసుకున్నాను. మేము పాత స్నేహితులం. వివిధ విషయాలపై మేము దీర్ఘసంభాషణలను జరిపాం" అని అన్నారు. ఇంకా ఇలా అన్నారు

"గత కొలది మాసాలుగా రాజకీయ పరిస్థితులు స్పష్టంగా అనుకమ్యూనిస్టుపార్టీ - ప్రజాసోషలిస్టు పార్టీ, ఇతర వామపక్షాలు అనేక పోరాటాలను, ఆందోళనా కార్యక్రమాలను ఉమ్మడిగా కొనసాగించాయి ఒకదాని కొకటి సన్నిహితమైనాయి. అందుచేత అందరూ ఏకమై ఎన్నికలలో కలిసి పోటీ చేయాలనే అభిప్రాయం ఈ అన్ని పార్టీలలోను ఏర్పడింది.

"డాక్టర్ లోహియా నాయకత్వం క్రింద నున్న సోషలిస్టుపార్టీలో ఒక ఒప్పందానికి రావడానికి కమ్యూనిస్టు పార్టీ ప్రయత్నిస్తుంది అయితే అఖిలభారత స్థాయిలో ఇందుకుగాను ఎట్టి నిర్ణీత చర్యలను తీసుకోలేదు కాని కొన్ని రాష్ట్రాలలో సోషలిస్టులను ఇప్పటికప్పుడే కలుసుకున్నాం"

అన్నివిశ్వవిద్యాలయాలలో మాపత్రికా రచనపై తరగతులు అవసరం

ప్రథమ ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సంఘ మహాసభ

అధ్యక్షపీఠంనుంచి శ్రీ కృపానిధి ఉద్ఘాటన

గుంటూరు, జూన్ 27

అన్ని విశ్వవిద్యాలయాలలోనూ పత్రికా రచన తరగతులను ప్రారంభించి విద్యార్థులు తమ వార పత్రికలను దినపత్రికలను నిర్వహించుకొనే అవకాశం కల్పించడం ద్వారా పత్రికా రచనలో ప్రత్యక్ష అనుభవాన్ని కూడా వారు పొందేటట్లు చేయాలని ప్రథమ ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ అధ్యక్ష పీఠంనుంచి శ్రీ జి. వి. కృపానిధిగారు ఉద్బోధించారు.

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల ప్రథమ మహాసభ నేడిక్కడ శ్రీ ఏకా దండయ్య పంతులుహాలులో ప్రారంభమైంది. రాష్ట్రం నలుమూలలనుంచీ పత్రికా రచయితలు మహాసభకు వచ్చారు.

అనేక సూచనలతో పత్రికా రచయితగా ప్రముఖ పత్రికలను నిర్వహించి ఇప్పుడు రచనా వ్యాసంగం నుంచి విరమించుకొన్న శ్రీ జి. వి. కృపానిధిగారు మహాసభకు అధ్యక్షత వహించారు.

పత్రికారచనావృత్తిని చేపట్టకలుచుకొన్న వారి కిప్పుడు దేశంలో తరతరాలుగా ఇచ్చే సౌకర్యాలు చాలా తక్కువగా వున్నందున ఆయన తమ విచారాన్ని వెలిబుచ్చారు. జాతీయోద్యమం పెరుగుతున్న పత్రికారచనావృత్తి అవసరాలను తీర్చాలంటే యువకులకు తగిన శిక్షణనిచ్చే అవకాశాలను తగినన్ని కల్పించాలన్నారు

ప్రధాన పత్రికలన్నీ త్వరలోనే సంస్థలుగా రూపొందగలవని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. అవిధంగా అవి ప్రజాభిప్రాయ ప్రతిబింబాలుగా తమ విధిని చక్కగా నిర్వహించగలవని తాయన్నారు. భిన్న పెద్దా చార తమ్యంలేకుండా ప్రతి వార్తా పత్రికా ప్రజాహితంకోసం ప్రజా సంస్థగా పెంపొందాలే కాని వ్యక్తుల లాభాలకు సాధనంగా రూపొందరాదని శ్రీ కృపానిధి అన్నారు. అలా ప్రజా సంస్థగా రూపొందిన కాడే మనం నిర్మించుకుంటల్పించిన సోషలిస్టు తరహా సమాజానికి అది అనుకూలంగా వుండగలదన్నారు.

తర్వాత ఆయన పత్రికా రచయితల చట్టాన్ని ప్రస్తావించి అది అందరి శ్రేయస్సుకోసం పనిచేయడానికి ప్రాతిపదికను వేసిందన్నారు. అనుభవాన్ని పురస్కరించుకొని అందులో కొన్ని మార్పులు చేయవలసి రాకమానదనీ కాని ఆచట్టం మూల స్వరూపం మాత్రం చాలా చక్కనిదని అందరికున్నవలెనే పొందిందనీ ఆయన చెప్పారు. పత్రికా రచయితలు సంఘంగా ఏర్పడినంత మాత్రాన పత్రికా రచయితగా తమకున్న ఆశయాలలేమీ భంగం కలుగబోదని ఆయన అన్నారు.

జులై 1 నుంచి అంతటా సిమెంటుకు ఒకే ధర

ప్రభుత్వ వ్యాపార సంస్థద్వారా అమ్మకం

న్యూఢిల్లీ, జూన్ 26

స్వదేశంలో తయారయిన సిమెంటు అయినా విదేశాలనుంచి దిగుమతి అయిన సిమెంటు అయినా జూలై ఒకటవ తేదీనుంచీ దేశమంతటా ఒకే ధరకు అమ్ముతామని కేంద్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఒకేధరకు అమ్మడం కోసం ప్రభుత్వ వ్యాపారసంస్థ సిమెంటు అమ్మకాన్ని ఆ తేదీ నుంచి చేపడుతుంది.

కాగా రైల్వే స్టేషన్లు ఉన్న ఊళ్ళలోమాత్రమే ఈ ధర వుంటుంది. ప్రభుత్వ వ్యాపార సంస్థ స్టేషన్లు ఉన్న పట్నాలలో సిమెంటు సంచి ఒక్కంటికి 102 రూపాయలకి అంతకు అమ్ముకుంది.

ఈ విషయమై ప్రభుత్వం నేడొక ప్రకటనచేస్తూ సిమెంటు పంపిణీకంటు పక్షపాతంలేకుండా వుండటంకోసం ప్రస్తుతం సిమెంటు వ్యాపారం చేస్తున్న సంస్థలను వినియోగించుకొన్నప్పటికీ అసలు సిమెంటు అమ్మకం బాధ్యత మాత్రం పూర్తిగా ప్రభుత్వ వ్యాపారసంస్థదేనని స్పష్టం చేసింది. విదేశాలనుంచి సిమెంటు దిగుమతి బాధ్యతకూడా పూర్తిగా ప్రభుత్వ వ్యాపార సంస్థదే.

ప్రభుత్వం సిమెంటుకు దేశమంతటా ఒకే ధరను కాని ప్రాంతాల వారీగా ఒకేరకమైన ధరనుకాని నిర్ణయించాలని ఆలోచిస్తున్నట్లు గతవారం వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటించారు.

ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అయిన సిమెంటు బహిరంగ మార్కెటులో వున్న 90 రూపాయలకు కొనుగోలుతోంది. సిమెంటు ఉత్పత్తికేంద్రానికి దగ్గర పక్కలగల ప్రాంతాలలో రవాణా ఖర్చులూ పంచీ ఖర్చూ వ్యాపారస్తుల లాభం వగైరాలతోసహా ఈ ధరకు అమ్ముతోంది.

దిగుమతి అయిన సిమెంటు ధర ఇంతకన్న తక్కువ 40 - 50 రూపాయలకు ఎక్కువగా వుంది

ఇప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన రు. 102-8-0 ఖరీ ఉత్పత్తిదారులకిచ్చే కంట్రోలు ధరకన్న అధికంగా వుంది. ఇప్పుడు ఉత్పత్తి దారులకిస్తున్న కంట్రోలు ధర టన్నుకు 71 రూపాయలు. ఈ రెండు ధరలకు గల తేడాను రెండు విధాలుగా వినియోగిస్తారు. ఒకటి. దేశంలో ఏ ప్రాంతానికైనా సంచిచేయడానికి అయే రవాణా ఖర్చులకు దీన్ని వినియోగిస్తారు. రెండు దిగుమతి అయిన సిమెంటును ఒకేగరిష్ట ధరకు అమ్మడంకోసం సబ్సిడీగా వినియోగిస్తారు.

దేశంలో ప్రస్తుతం సాలీనా 45 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతోంది. అభివృద్ధి ప్రణాళికల దృష్ట్యా సిమెంటును విరివిగా దిగుమతి చేసుకొనవలసిన అవసరం కనిపిస్తోంది.

జూలై 15 తేదీనుంచి సిమెంటు ఉత్పత్తిదారులందరూ ఉత్పత్తి అయిన సిమెంటునంతనీ ప్రభుత్వ వ్యాపార సంస్థకే అమ్మితీరాలి. ఇందుకుగాను పరిశ్రమల అభివృద్ధి చట్టంలోని 18 వ సూత్రి ప్రకారం ప్రభుత్వం కొత్త ఒక ఉత్తర్వు జారీచేసింది.

ఉత్పత్తిదార్లు ప్రస్తుత అమ్మకం ఏజన్సీలద్వారానే ఇకముందుకూడా ప్రభుత్వం సిమెంటు అమ్మకాన్ని కొనసాగిస్తుంది కాగా ఈ ఏజన్సీలు ఇటువైపున ప్రభుత్వ వ్యాపారసంస్థ ఏజన్సీలుగా వ్యవహరిస్తాయి.

మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్ర, హైద్రాబాద్ రాష్ట్రాల ప్రతినిధులతో ఆగస్టు 25-27 తేదీల్లో మద్రాసులో విద్యామహాసభ జరుగుతుంది.

రష్యా - సిరియా సంయుక్త ప్రకటన

మాస్కో, జూన్ 25

సిరియా, సోవియట్‌ల మధ్య సత్సంబంధాలు పెంపొందటం, ప్రపంచ శాంతి భద్రతలకు తోడ్పడుతుందని మాస్కోలో ఉభయదేశాల తరఫున జారీ చేయబడిన సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

సోవియట్ విదేశాంగ మంత్రి షెపిలోవ్, సిరియాప్రతినిధులతో సంభాషణలు పూర్తిచేసిన తర్వాత ప్రకటన వెలువడింది. సంభాషణలు స్నేహపూర్వక వాతావరణంలో సాగాయని, ఒకరి అభిప్రాయాలు మరొకరికి తెలుపుకున్నారని ప్రకటన వివరించింది

అల్జీరియా సమస్యపై చర్చకు భద్రతా సమితి తిరస్కృతి: పాశ్చాత్యరాజ్యాలకు ఇరాన్ హెచ్చరిక

న్యూయార్క్, జూన్ 26

అల్జీరియా సమస్యపై చర్చ జరపాలని అరబ్ ఆసియా రాజ్యాలవారు చేసిన ప్రతిపాదనను భద్రతా సమితి నేడు తిరస్కరించింది. అజెండాలో ఈ సమస్యను చేర్చడానికి అనుకూలంగా ఇద్దరు, ప్రతికూలంగా ఏడుగురు ఓటుచేశారు. ఇద్దరు తటస్థంగా వున్నారు.

ఇరాన్, సోవియట్ దేశాలు మాత్రమే చర్చ జరపాలని కోరాయి. యుగోస్లావియా, చాంగ్ ముతాలు తటస్థత వహించాయి.

అంతకుముందు, అల్జీరియా సమస్యపై చర్చను కాలనిర్ణయంచేకుండా వాయిదావేయాలని సోవియట్ ప్రతినిధి ప్రతిపాదించగా, 7-1 ఓట్లతో అది తిరస్కరించబడింది. ముగ్గురు తటస్థత వహించారు.

అల్జీరియాలో ఏర్పడిన [illegible] ఆసియారాజ్యాలు చేసిన అభ్యర్థనను పురస్కరించుకుని, భద్రతా సమితి నేడు సమావేశమైంది. అప్పుడు సోవియట్ ప్రతినిధి ఆర్కాడీ సాబోలేవ్ ఈ సమస్యను వాయిదా వేయాలని ప్రతిపాదించారు.

ఈ సమస్యను చాలా ముఖ్యంగా తాము భావిస్తున్నామని పరిస్థితిని పరిశీలించడానికి, అవసరమైన సమాచారాన్ని సేకరించడానికి సమితి సభ్యులకు కొంతవ్యవధి అవసరమని భావిస్తున్నామని ఆయన అన్నారు.

ఫ్రెంచి ప్రతినిధి హెన్రీ ఆల్బాండ్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు. సమాచార సేకరణకు ఈ వరకే తగు వ్యవధి ఇవ్వబడిందన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి పియర్సన్ డిక్సన్ మాట్లాడుతూ, అల్జీరియా సమస్యను చర్చించాలా లేదా అనే విషయం నిర్ణయించనిదే, చర్చను వాయిదా వేసే ప్రసక్తి లేదన్నారు.

ఆ తర్వాత సోవియట్ ప్రతిపాదన నిరాకరించబడింది. అంతట ఫ్రెంచి ప్రతినిధి ఈ సమస్యను అజెండాలో చేర్చాలని ప్రతిపాదించారు. అల్జీరియా సమస్య ఫ్రాన్స్ అంతరంగిక వ్యవహారమని ఆయన అన్నారు.

ఇరాన్ ప్రతినిధి జలాల్ ఆబూ దీన్ని వ్యతిరేకించారు. అల్జీరియా సమస్యనుగురించి సందేహాలున్నప్పటికీ, అక్కడ జరిగేయుద్ధం పెద్ద అంతర్యుద్ధ మవుతుందని, ఇది కొన్ని సందర్భాలలో అంతర్జాతీయ స్థాయికి దేనికోవచ్చునని ఆయన అన్నారు. ఫ్రాన్సు, అల్జీరియాలో పెద్ద ఎత్తున వలసయుద్ధాన్ని సాగిస్తోందన్నారు.

ఏజా టెక్నికల్ కారణాలను పురస్కరించుకుని చర్చను నిరాకరించడం తగదని ఆయన అన్నారు అలాచేస్తే, పరిస్థితి విషమిస్తుంది; పెద్ద రాజ్యాలతో తగాదాపడే చిన్న దేశాలను ఐ. రా. సం. కాపాడజాలదనే అభిప్రాయం ధ్వనిస్తుంది అని అన్నారు.

ఆసియా, ఆఫ్రికాదేశాలు న్యాయసమానత్వ మాత్రాల ప్రాతిపదికపై ప్రపంచ శాంతికోసం పాశ్చాత్యరాజ్యాలతో సహకరించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇప్పుడు మీరుతీసుకున్నే వైఖరి ప్రపంచ ప్రజలను రెండు శిబిరాలలోకి చీల్చుతుంది అని ఇరాన్ ప్రతినిధి హెచ్చరించారు.

కామన్వెల్తు [illegible]

లండన్‌లో ఊహాగానాలు

లండన్, జూన్ 26

కామన్వెల్తు ప్రధాన మంత్రుల సమావేశం రేపు ప్రారంభం కానున్న తరుణంలో, అసలు కామన్వెల్తు భవిష్యత్తు ఏమిటి అనే సమస్యపై ఇక్కడ పత్రికలలోనూ, కామన్వెల్తు ప్రతినిధులమధ్యనూ విరివిగా చర్చలు సాగుతున్నాయని పి. టి. ఐ. ప్రత్యేక విలేఖరి రాస్తున్నారు.

ఐదు సమస్యలదృష్ట్యా కామన్వెల్తు పరిస్థితిని పునః పరిశీలనచేయవలసిన అవసరం ఏర్పడిందని, తదనుగుణంగా రాస్తున్నారు. ఒకటి: అగ్నేయాసియా, బాండాంగ్ సమావేశాలు లాంటి సైనిక సందర్భాలు విలువలేమిటి అనే విషయంపై బ్రిటిష్ తదితర కామన్వెల్తు రాజ్యాలు ఇండియా వైఖరిని ఆమోదించలేకపోవడం, రెండు. అరబ్ స్థావరాలు తొలగించాలని బ్రిటిష్ కాయకే బ్రిటిష్‌ని కోరడం; మూడు: ఇండియా దక్షిణాఫ్రికాల మధ్య జాతి విచక్షణ సమస్యలు తలెత్తడం; నాలుగు: కామన్వెల్తు దేశాలమధ్య తగాదాలు రావడం. ఉదాహరణకు కాశ్మీర్ సమస్య; ఐదు: వలస విధానంపై విభేదాలు.

ఈ విభేదాలను పరిష్కరించుకోడానికి సులభమైన మార్గమేదీ లేదని భారతీయ వర్గాలవారు భావిస్తున్నారు.

జూలై 1వ తేదీ తమ కార్యాలయ దినంగా పరిగణించి ఆరోజున ప్రదర్శనలు చేయాలని అఖిలభారత రైల్వే స్టేషన్లు మాస్టర్సంఘం నిర్ణయించింది.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 26

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ జూలై 30 వ తేదీ నుండి ఇప్పుడు సమావేశమౌతుంది.

జోర్డాన్ పార్లమెంటు రద్దు

అమ్మాన్, జూన్ 26

జోర్డాన్ దినుర్ నాబల్సుసీ రద్దు చేస్తూ నేడు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ప్రభుత్వానికి నాబల్సుసీకు తగాగా తీర్పుడినందున ఈ ఉత్తర్వు జారీ అయింది.

1956 జూన్ 28 గురువారం
దుర్ముఖినామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ
పంచమి రా. 11-12
ధనిష్ఠ ప. 11-10

విశాలాంధ్ర

గురువారం 28-6-56

ఈజిప్ట్ అధ్యక్షుడు కర్నల్ నాజర్

ప్రాచీనసాగరికతకు ఆటపట్టయిన ఈజిప్ట్ దేశప్రజలు అత్యధిక సంఖ్య ఓట్లతో గమాల్ అబ్దుల్ నాజర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. స్వతంత్ర ప్రజాస్వామిక రిపబ్లిక్‌గా ఈజిప్టు దేశం రూపొందుతున్న సమయంలో ఆ దేశ ప్రజలకు ప్రపంచ ప్రజానీకమంతా ధన్యవాదాలర్పించుతుంది.

కర్నల్ నాజర్ సామాన్య మధ్య తరగతి కుటుంబంలో - పోస్టల్ శాఖ గుమాస్తా ఇంట్లో - జన్మించాడు. స్వయం కృషి ద్వారా మిలిటరీ సర్వీసులో లెఫ్టినెంట్ కర్నల్ పదవి పొందాడు. సైన్యంలో అభ్యుదయ భావాలు కలవారందరినీ సమీకరించి విప్లవ సంఘాన్ని నిర్మించాడు. 1952 లో తిరుగుబాటు చేసి విప్లవసమితి ఫరూక్ రాజును పదచ్యుతుని చేసింది. జనరల్ నజీబ్ అధ్యక్షతను కొత్త ప్రభుత్వాన్ని స్థాపించింది.

మధ్యయుగపు ఫ్యూడల్ నిరంకుశపరిపాలనా విధానాన్ని, భూస్వామ్య ఆర్థిక విధానాన్ని రద్దుచేసినప్పుడుగాని ఈజిప్ట్ దేశం పురోగమించలేదని విప్లవసమితి విశ్వాసం కాని; అందుకవసరమైన చొరవను అప్పటి కధ్యక్షుడుగా వున్న జనరల్ నజీబ్ చూపలేక పోయాడు. అందుచేత విప్లవ సమితికి - నజీబ్‌కు మధ్య ఘర్షణలు వచ్చాయి. నజీబ్‌ను అధ్యక్ష పదవినుంచి తొలగించి, విప్లవ సమితి కర్నల్ నాజర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకుంది.

నాటినుండి ఈజిప్ట్ దేశ గౌరవం, ప్రతిష్ఠ ఎంతో పెరిగాయి. కర్నల్ నాజర్ అరబ్బు దేశాలను విశ్వపరచాడు. ప్రపంచ శాంతిని కాపాడేందుకు, యుద్ధోన్మాదులైన సామ్రాజ్యవాదుల ఆటను కట్టించేందుకు శాంతి శక్తులను బలపరచాడు.

తద్వారా ఈజిప్ట్ దేశ రాజకీయ స్వాతంత్ర్యాన్ని బలపరచుకునేందుకు కర్నల్ నాజర్ కృషిచేశాడు. సూయజ్ కాలువ ప్రాంతాన్నుంచి బ్రిటిషు సైన్యాలను ఉపసంహరించి తీరాలని పట్టుపట్టాడు. చివరకు ఈ నెల 18 తేదీతో ఆఖరి బ్రిటీషు సైన్యం ఈజిప్టు భూమినుండి తొలగిపోయింది. ప్రజలంతా జాతీయ స్వాతంత్రోత్సవాలను జరుపుకున్నారు.

విప్లవసమితి తమ దేశానికి అభ్యుదయకరమైన రాజ్యాంగాన్ని తయారు చేసింది. దాని ప్రకారం అధ్యక్షుడు, జాతీయ అసెంబ్లీ ప్రజలందరిచే ఎన్నుకోబడుతారు. స్వతంత్రమైన న్యాయ పరిపాలనా శాఖ వుంటుంది. నూతన రాజ్యాంగం క్రింద జరిగిన ప్రథమ ఎన్నికలలో ప్రజలు కర్నల్ నాజర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. జన్టబర్‌లో జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. ఈలోగా అధ్యక్షుడే మంత్రి వర్గాన్ని నియమించి, వారి సలహాతో పరిపాలన సాగించుతాడని వార్తలు తెలుపుతున్నాయి.

నూతన రాజ్యాంగం ప్రజలందరికీ ఉచిత విద్యను, వ్యవసాయ సంస్కరణలను వాగ్దానం చేస్తోంది. నైలునదీ జలాలను వినియోగించి దేశసంపదను పెంపొందించేందుకు అధ్యక్షుడు నాజర్ యిదివరకే ఇతర దేశాలతో సంప్రతింపులు ప్రారంభించాడు. ఆర్థికసహాయం పేరుతో రాజకీయ మరతులను రుద్దాలని ప్రయత్నించిన సామ్రాజ్యవాదుల కుట్రలను భగ్నంచేస్తూ వచ్చాడు.

నాజర్ అధ్యక్షత క్రింద ఈజిప్ట్ రిపబ్లిక్ నూతన విజయాలను సాధించుతుందని ఆశించుతున్నాం. వ్యవసాయాన్ని, పరిశ్రమలను పెంపొందించుకుని తమ దేశ ఆర్థిక పునాదులను బలపరచుకుంటారనీ, పాడిపంటలతోనూ, సుఖసంపదలతోనూ వర్ధిల్లేందుకు ఈజిప్ట్ ప్రజలు కృషి చేస్తారని విశ్వసించుతాం.

విమానాల రంగంలో సోవియట్ ఆధిక్యత

నమ్మశక్యంగాని పురోగమనం అక్కడ జరుగుతోందని అమెరికన్ నిపుణుని ప్రకటన

బెల్‌గ్రేడ్, జూన్ 26

విమానాల రంగంలో సోవియట్ యూనియన్ అమెరికాను పూర్తిగా మించిపోయిందని, సుప్రసిద్ధ అమెరికన్ సైనిక విమానశాస్త్ర నిపుణుడు అలెగ్జాండర్ సెవర్‌స్కీ అభిప్రాయం వెలిబుచ్చారు

"నేవల్ రివ్యూ" అనే పత్రికలో ఆయన వ్యాసంరాస్తూ, అమెరికన్ సైన్యాధిపతులు "క్రియాబద్ధంగా" సైనిక వ్యూహం పథకాలను తయారు చేస్తుండగా, సోవియట్ యూనియన్ నమ్మశక్యంగాని పాంతిక పురోగమనం సాధిస్తోందని అన్నాడు.

ఇప్పటికి తెలిసిన విషయాలను బట్టి, సోవియట్ తయారుచేసిన ఖండాంతర కాంబర్ టి-37, అమెరికా తయారుచేసిన విమానాలన్నింటికన్నా గొప్పదిగా వుందనీ, దాన్నపుడే సోవియట్ విమాన దళంలో ఉపయోగిస్తున్నారనీ ఆయన తెలిపాడు.

"రష్యన్ విమానదళానికి మధ్యలో స్థావరాలు అవసరంలేదు. అందుచేత, అతి ఆకస్మాత్తుగా ఆ విమానాలు మనపై దాడిచేయగలవు" అని అన్నాడు. సోవియట్ మున్నంత జెట్ సాధనాలతో కూడిన విమాన దళం, ప్రపంచంలో ఏ దేశానికీ లేదన్నాడు. ఖండాంతర రాకెట్ అస్త్రాలలోకూడా పరిస్థితి ఇదే విధంగా వుందన్నాడు. అణ్వస్త్ర ముఖాలు కలిగిన సూపర్‌సానిక్ విమానాలతో సోవియట్, అమెరికాకు విదేశాలలోగల విమాన స్థావరాలన్నింటినీ ఒకే సమయంలో నాశనం చేయగలదన్నాడు.

సైకిమైన రాడార్ పరికరాలను కూడా వీరు చూచారు.

ధ్వనికన్నా వేగంగా ప్రయాణం చేయగల జెట్ విమానాన్ని నిన్న పశ్చిమ దేశాలవారికి చూపెట్టారు.

మాస్కోకు 40 మైళ్ళ దూరంలో కుబింకా అనేచోట విమానాశ్రయంలో సోవియట్ విమానాలలో పలువరకాలను పశ్చిమదేశాల ప్రతినిధులకు చూపించారు. వీటన్నిటినీ ఒక వరసలో వుంచగా, వాటి 20 అడుగుల దూరంలో వాటిముందునుంచి చూచుకుంటూ వెళ్ళాను.

సోవియట్ తయారుచేసిన కొత్త కాంబర్ ధ్వనివేగాన్ని ఎక్కువగా మించలేక పోవచ్చునని పాశ్చాత్య ప్రతినిధులన్నారు. అయితే ఈ మాత్రం వేగం సాధించిన కాంబర్ కూడా పాశ్చాత్య రాజ్యాలకు లేదని వారు ఒప్పుకున్నారు

తక్కువ వడ్డీతో లభిస్తున్న సోవియట్ రుణాలు

ఇండియాకు లాభదాయకమని ప్రకటన

బాన్, జూన్ 25

తక్కువవడ్డీతో సోవియట్ ఇస్తున్న రుణాలు ఇండియాకు చాలా లాభకరంగా వుంటున్నాయి అని భారత వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ నేడిచ్చట అన్నారు. శ్రీ అయ్యంగార్ ఇక్కడ వారంరోజు లుంటారు.

ఇండియాలో ఉక్కు కర్మాగారం నిర్మించే విషయంలో మాటికి రెండున్నర వడ్డీకి సోవియట్ ఇస్తానన్న రుణాన్ని తాము అంగీకరించడం పై కారణం వల్లనే నన్నారు. కర్మాగారానికి అవసరమైన యంత్రాల నిర్మాణం రష్యాలో అపుడే ప్రారంభమైందన్నారు.

ఇండియాలో ఉక్కు కర్మాగారం నిర్మించదలచిన బ్రిటిష్ కంపెనీలవారు బ్రిటిష్ బ్యాంకులేటు (నూటికి 5½) కు కొద్ది ఎక్కువ వడ్డీకి రుణం ఇస్తామన్నారు. అయితే దాని అర్థం వారు మమ్మల్ని మింగేయదలిచారని కాదు. వారు దేశంలో ఇప్పుడా వడ్డీ వుంది అని శ్రీ అయ్యంగార్ అన్నారు.

ఇంజన్లకు తామిచ్చిన పెద్ద కాంట్రాక్టు పశ్చిమ దేశాలకు వెళ్లిందని, సిమెంటు కాంట్రాక్టు తూర్పు దేశాలకులభించిందని ఆయనచెబుతూ, తమకు ప్రత్యేకాభిమానం ఎవ్వరిమీద లేదన్నారు.

పశ్చిమ జర్మనీతో వ్యాపార సంబంధాలు ఏర్పరుచుకునే సందర్భంలోనే తాను బాన్ వచ్చానన్నారు ప్రభుత్వ నాయకులతో, పరిశ్రమల ముఖ్యులతో సంప్రదింపులు జరుపుతానన్నారు పశ్చిమ జర్మనీలో భారతీయ విద్యార్థులు, పరిశ్రమలలో శిక్షణపొందేవారు మొత్తం 700 మంది వున్నారన్నారు.

ఆధునిక రష్యన్ జెట్ విమానాల లోపలి భాగాలు

పశ్చిమరాజ్యాలవారిచే పరిశీలన

మాస్కో, జూన్ 26

యుద్ధంలో పురుషులోగించదగిన పరికరాలతో నమూనాలకు చెందిన విమానాల లోపలిభాగాలను సోవియట్ నేడు పాశ్చాత్య రాజ్యాలవారికి చూపించింది.

రష్యన్ విమాన దినోత్సవ సందర్భంలో ఇక్కడకు వచ్చిన పశ్చిమ రాజ్యాల విమాన శాఖాధిపతులను సోవియట్ విమానదళం ఇంజనీర్ల శిక్షణ కేంద్రానికి తీసుకువెళ్ళి, మూడు అతి ఆధునికమైన జెట్ విమానాలను చూపించారు. విమానాల రెక్కలను, ఇతర భాగాలను ఊడదీసి లోపల వివరంగా చూపెట్టారు. ఆధు

'పారిశ్రామికీకరణకు వ్యతిరేకిని కాను'

ఆచార్య భావే వివరణ

పుదుచేరి, జూన్ 26

స్వదేశీ విదేశీ పరిశ్రమలకు వ్యతిరేకమైనట్లు కాని, దేశంలో పరిశ్రమల విస్తరణపట్ల కాని తనకు వ్యతిరేకత ఏమీలేదని ఆచార్య వినోబాభావే నేడిక్కడ పి టి ఐ విలేఖరికి వివరించారు

శ్రీ భావే ఒక జుబాసి ద్వారా ఆ విలేఖరితో ప్రసంగించారు ఆర్థిక విధానం విషయంలో తన అభిప్రాయాలను ఆయన స్పష్టీకరించారు

భారీ కీలక పరిశ్రమలకు సంబంధించినంత వరకూ పరిశ్రమల విస్తరణ విషయంలో తనకు అభ్యంతరం ఏమీ లేదని ఆయన చెప్పారు సన్నకారు పరిశ్రమలనూ, కుటీర పరిశ్రమలనూ గ్రామస్థులే స్వయంగా పెంపొందించుకొనవలసి వున్నదన్నారు. గ్రామీణులందరికీ ఉద్యోగం దొరకాలంటే ఇంతకుమించి వేరుమార్గం లేదన్నారు.

ప్రణాళికా సంఘంవారు ఆమోదించిన జాతీయ విధానానికి తన అభిప్రాయాలకూ వైరుధ్యం ఎక్కడా లేదన్నారు.

గ్రామాభ్యుదయాన్ని సాధించాలంటే గ్రామాలలో దొంతే నుడిసరుకుతో అక్కడివారికి కావలసినంత వరకూ వాడకం వస్తువులను గ్రామాల్లోనే తయారు చేయాలనీ, మిగిలిన ముడిసరుకును మాత్రమే ఎగుమతి చేయాలనీ అర్థశాస్త్రజ్ఞులంతా ఒప్పుకొన్నారని శ్రీ భావే చెప్పారు.

తిండి గింజలు, పాలు, పాల పదార్థాలూ, బట్టలూ మున్నగు అత్యవసర వస్తువుల ఉత్పత్తిని పెంచనిదే గ్రామప్రజల జీవనస్థాయి పెరగజాలదనీ, ఈ పనిని గ్రామీణులే సాధించుకొనవలసి వుంటుందనీ ఆయన అన్నారు. ఈ వస్తువులను పైనుంచి గ్రామాలకు పంపించడానికి వీలుపడదన్నారు. కాగా గ్రామీణులు ఈ వస్తువులను తమ అవసరాలకు మాత్రమే కాకుండా పరిసర పట్నాలలో తమ సోదరుల అవసరాలకోసంకూడా ఉత్పత్తి చేస్తారన్నారు.

పట్నవాసంవారి కార్యక్రమాలను గురించి చెపుతూ ఇప్పుడు విదేశాల నుంచి దిగుమతి అవుతున్న సరుకులన్నింటిని పట్నవాసంవారు ఉత్పత్తి చేయవలసి వుంటుందన్నారు. అలా చేయడానికి మొట్టమొదట వారు తిండి మరలూ, ధాన్యం మరలూ, నూనె మిల్లులూ వగైరాలను స్థాపించి గ్రామీణ రంగాన్ని ఆక్రమించుకొంటున్నారనీ, అవిధంగా గ్రామీణులకు పని తిండీ కూడా లేకుండా చేస్తున్నారని శ్రీ భావే విమర్శించారు.

ఎగుమతుల విషయంలో తన అభిప్రాయాన్ని వివరిస్తూ ఆహారధాన్యాలను కనీసం రెండు సంవత్సరాలకు సరిపడ నిలవలనైనా వుంచుకొని అపైన మిగిలినవాటిని మాత్రమే ఎగుమతి చేయాలని శ్రీ భావే చెప్పారు.

ద్రవిడస్తాన్

శ్రీ వినోబాభావే విమర్శ

పుదుపేట, జూన్ 26

ద్రవిడస్తాన్ స్థాపించాలన్న ఆందోళన అర్థరహితమని శ్రీ వినోబాభావే నేడిచ్చట ఒక ప్రసంగంలో తెలియజేశారు. శ్రీ వినోబా ఇలా అన్నారు.

"ద్రవిడ మున్నేత్ర కజగం, సర్వసీ స్వతంత్రమైన ఒక దక్షిణరాష్ట్రం కావాలని ఆందోళన చేస్తున్నది ఇది అర్థరహితం చిన్న రాష్ట్రాలు దీర్ఘకాలం స్వతంత్రంగా ఉండలేవు

"ఆంధ్ర, తమిళనాడువంటి భాషా రాష్ట్రాల విషయంలేదు. తమ వ్యవహారాలు తామే నిర్వహించుకోగల ఇట్టి రాష్ట్రాలకు మరింత ఎక్కువగా అధికారాలు ఇవ్వాలని నా ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వంపైకి అందు కభ్యంతరం చెప్పబోవచ్చు. ఏ పరిస్థితులలోను ఒక రాష్ట్రం యొక్క పరిపాలన, విద్యాబోధ, ప్రజల మాతృభాషలలోనే జరగాలి" అని శ్రీ భావే అన్నారు.

జీవిత భీమా కార్పొరేషన్ చట్టం

జులై 1 నుండి అమలు

న్యూఢిల్లీ, జూన్ 26

జీవిత భీమా కార్పొరేషన్ చట్టం జూలై 1 వ తేదీనుండి అమలులోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నేడొక ప్రకటన జారీ చేసింది.

ఇలా ప్రకటించినందువల్ల కార్పొరేషను ఏర్పడకముందే, ప్రభుత్వం కొన్ని చర్యలను తీసుకోవడం సాధ్యమవుతుంది. కార్పొరేషను, ఈ సంవత్సరం ఆగస్టులోనో, సెప్టెంబరులోనో ఏర్పడుతుంది.

చేనేతకు మరమగ్గాలు

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 26

చేనేత రంగంలో మరమగ్గాలను ప్రవేశపెట్టడానికి తగు పథకాలను తయారుచేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది

తాము ఇటీవలచేసిన సూచనలను ఆధారంచేసుకొని ఈ పథకాలను తయారు చేయాలని కోరింది కేంద్రం ఇటీవల చేసిన సూచనలివి

ప్రస్తుతం గృహకారపద్ధతిలో పని చేస్తున్న చేనేతవారి ఉత్పత్తివిధానం పక్కబడ్డంకోసం 1956 నుంచి 58 వరకూ రెండు సంవత్సరాలలోనూ 85 వేల మరమగ్గాలను నెలకొల్పాలి. ద్వితీయప్రణాళికాకాలంలో అదనంగా ఉత్పత్తికావలసిన 170కోట్ల గజాలకూ చేనేత రంగంలో మరమగ్గాలను ప్రవేశపెట్టడంద్వారా 20కోట్ల గజాలబట్టను ఉత్పత్తి చేయవలసి వుంటుంది.

ప్రస్తుత చేనేత సహకార సంఘాలలో వున్న చేతగ్గాలస్థానే మరమగ్గాలను స్థాపించడానికి తోడ్పడవలసివుంది. ప్రస్తుతం సహకార సంఘాలలో లేని నేతపనివారితో మరమగ్గం సహకార సంఘాలను నెలకొల్పవలసివుంది. అయితే మరమగ్గం పనిచేసే చోట చేతగ్గాన్ని మూలపడవేయవలసిన అవసరం ఏమాత్రమూ లేదు

సహకార సంఘాలలోని చేనేతవారికి మరమగ్గాలకూ, నాటామూలధనానికీ, నిర్వహణ వ్యయానికీ కావలసిన సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం యిస్తుంది. ఇతర యంత్రాలకు కూడా కేంద్రం ధనసహాయం చేస్తుంది.

మరమగ్గాలను నెలకొల్పడం, వాటితో పనిచేయడం విషయంలో తరఫీదు ఇవ్వడంకోసం రాష్ట్ర ప్రభుత్వం కొందరిని ఎన్నిక చేయాలి వీరు తర్వాత మరమగ్గం శిక్షకులుగా పనికివస్తారు

మరమగ్గాల పంపకం

ఢిల్లీలో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 26

14,600 మర మగ్గాలను వివిధ పారిశ్రామిక కేంద్రాలకు ఎలా పేటా యించాలనే విషయమై వాణిజ్య మంత్రిత్వశాఖలో నేడు చర్చలు జరిగాయి. కేంద్రంలో వినియోగ వస్తువులమంత్రి శ్రీ కానుంగో, ఢిల్లీ, కాన్పూర్ పారిశ్రామికుల ప్రతినిధులు చర్చలలో పాల్గొన్నారు

బొంబాయి అహమ్మదాబాద్ పారిశ్రామిక ప్రతినిధులతో ఇంతకు ముందే చర్చలు జరిగాయి. కలకత్తా మద్రాసు ప్రతినిధులతో ప్రభుత్వం త్వరలో చర్చలు జరుపుతుంది.

విదేశాలకు ఎగుమతి చేసేందుకై అదనంగా 85 కోట్ల గజాల బట్టను మిల్లులు ఉత్పత్తి చేయవచ్చునని కేంద్ర ప్రభుత్వం ఈమధ్యనే అనుమతించిన విషయం పాఠకులకు విదితమే

గోవాలో నిర్బంధ విధానం

ప్రముఖ పారిశ్రామికుని అరెస్టు, చిత్రహింసలు

బెల్గాం, జూన్ 26

గోవాలో ప్రముఖ పారిశ్రామిక యజమాని అయిన శ్రీ సదానంద వర్గింకర్‌ను, గోవా పోలీసులు నిర్బంధించి, దారుణంగా చిత్రహింసలకు గురిచేసి, గోవాలోని అగూడా జైలులో ఉంచారని గోవా జాతీయ కాంగ్రెసువర్గాలు నేడు ప్రకటించాయి. శ్రీ సదానంద గోవా విముక్తి ఉద్యమంపట్ల సానుభూతి కలవారు

గోవాలో పోలీసు నిర్బంధ విధానాన్ని గురించి ఈ క్రింది విషయాలు కూడా తెలుస్తున్నాయి.

ఈ నెలలో మొత్తం 400 మంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో 15 ఏండ్ల బాలురు ఇద్దరున్నారు. త్రోవనపోయే పోలీసును వేలుపెట్టి తన స్నేహితునికి చూపినందుకు, వీరిలో ఒకరు అరెస్టు చేయబడ్డారు.

కర్నూలు, జూన్ 27

ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేదీ తమ వేసంగి విడుదులైన వార్తేనుంచి ఆయన సతీమణితోనూ, ఇతర స్వంత సిబ్బందితోనూ నేడిక్కడికి తిరిగి వచ్చారు. శ్రీ త్రివేదీ ఏప్రిల్ 15 వ తేదీన వార్తేలలో వేసవిమకాం పెట్టడానికి వెళ్లారు.

భారత-చైనాదేశాలమధ్య తంతి తపాలా సర్వీసు

ఒప్పందం కుదుర్చుకోడానికి వచ్చేనెలలో చైనానుండి ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, జూన్ 26

భారత - చైనా దేశాల మధ్య తంతి తపాలా సర్వీసును నడిపే విషయమై ఒప్పందం కుదుర్చుకోడానికి న్యూఢిల్లీలో త్వరలోనే చర్చలు ప్రారంభం కానున్నాయి. వచ్చే నెలలో చైనా నుండి ఒక రాయబార వర్గం ఇక్కడకు రానున్నది

వివిధ దేశాలమధ్య తంతి తపాలా సంబంధాలను 'అంతర్జాతీయ తంతి తపాలా సంస్థలద్వారా ఏర్పాటు చేస్తారు.

అంతర్జాతీయ మరకుల ద్వారా ఏర్పాటు అవసరం లేని దేశాలు తమతోతాము ఇందుకు ఒప్పందాలు కుదుర్చుకుంటాయి. లేదా ఉభయ దేశాల్లో ఏదేశమైనా అంతర్జాతీయ తంతితపాలా సంఘాలలో సభ్యులు కానపుడుకూడా పరస్పర ఒడంబడికలు చేసుకుంటాయి.

అంతర్జాతీయ తంతితపాలా సంఘంలో నవచైనాకు ఇంకా సభ్యత్వంలేదు. ఆ స్థానంలో కొమింటాంగ్ మూకా ప్రతినిధి వున్నాడు అందుచేత భారతచైనా దేశాలమధ్య ఈ పరస్పర ఒడంబడిక అవసరమైంది. నవచైనా ప్రభుత్వం ఏర్పడిన దగ్గరనుండిభారత చైనా దేశాలమధ్య తంతి తపాలాల నిమిత్తం తాత్కాలిక ఏర్పాట్లు జరిగాయి.

భారత చైనా దేశాల మధ్య అంతర్జాతీయ క్రమ విధానం ప్రకారం తంతితపాలా సంబంధాలు ఏర్పడడానికి - అంతర్జాతీయ తంతి తపాలా సంఘంలో నవచైనాస్థానం నవచైనా ప్రభుత్వానికి ఇవ్వవలసిందిగా భారత దేశం కోరుతోంది.

ఈలోగా భారత చైనాదేశాల మధ్య నానాటికీ పెరుగుతున్న వర్తక వ్యాపారాలు, సాంస్కృతిక సంబంధాలవలన ఎట్టిఆలస్యంలేకుండా తంతి తపాలా సౌకర్యాలను సుస్థిర ప్రాతిపదికపై ఏర్పరచవలసిన అగత్యం ఏర్పడింది.

ఢిల్లీలో జరుగనున్న చర్చల్లో తపాలా పంపే పద్ధతులు, కార్యాలయాలు, రేట్లను నిర్ణయించేవిధానం జమాఖర్చులపద్ధతి, ఇందువలన వచ్చే ఆదాయంలో ఉభయదేశాల వాటాలు మొదలైన విషయాలచర్చకువస్తాయి.

వచ్చే కొద్దివారాల్లోను ఈ ఉభయ దేశాలమధ్య విమానఒడంబడిక గురించి కూడా చర్చలు ప్రారంభమవుతాయి.

శ్రీ సవరిముత్తు నిరాహారదీక్ష

యస్ జి వోల కోర్కెల సాధనకై

మద్రాసు, జూన్ 26

యస్ జి వోలకోర్కెల సాధనకై మద్రాసు సెక్రటేరియట్‌లో ఒక గుమస్తా విన శ్రీ ఆర్. సవరిముత్తు ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించారు

శ్రీ సవరిముత్తు సెక్రటేరియట్ కార్యాలయం ముందు కూర్చొని తన ఉపవాస వ్రతం చేస్తున్నారు. వీరు 11 ఏండ్లుగా గుమాస్తాపని చేస్తున్నారు

కేంద్ర ఉద్యోగుల స్కేళ్ళను రాష్ట్ర ఉద్యోగులకు కూడా ఇవ్వవలెనని మద్రాసు యస్ జి వోల సంఘం తీర్మానించినవిషయం పాఠకులకు విదితమే

భారత సేవక్ సమాజం

విరాళాలకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 26

భారతసేవక్ సమాజానికి విరివిగా విరాళా లివ్వవలసిందని ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి చేస్తున్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా సహకారాన్ని సంపాదించడంలో ఈ సమాజం ఎంతగానో తోడ్పడుతుందనీ ద్వితీయ ప్రణాళికలోని అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచడానికి ఈ సమాజం ఇంకా వ్యాప్తిపొందవలసిన అవసరంవుందనీ ప్రధాని నెహ్రూ తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

భారతదేశంలో జనాభా ఎక్కువైందన్న వాదనను శ్రీ వినోబాభావే పుదుపేట ప్రసంగంలో నిరసించారు.

కాంగ్రెసు, కమ్యూనిస్టు ఆఫీసులపై దాడి

దోర్నకల్లులో అధికార కాంగ్రెసువాదుల దురంతాలు

దోర్నకల్లు, జూన్ 27

ఘటనకోట తాలూకా దోర్నకల్లులో నున్న స్వతంత్ర కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాలపై నిన్న రాత్రి తాలూకా కాంగ్రెసు కార్యకులు గండి మల్లిఖార్జునరావు, గండి సత్యంగార్ల నాయకత్వాన కొందరు కాడిలు గాడిలేశారు.

కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులోనున్న మైక్రోఫోను, పెట్రోమాక్సులైట్లను, మరికొంత సామాగ్రిని దుండగులు విధ్వంసం చేశారు. ఎర్రజండాలను ఎత్తుకెళ్ళి తగులపెట్టారు. ఆ తర్వాత వీరు కాంగ్రెసు టికెట్లు పైగా కాక స్వతంత్రంగా పోటీ చేస్తున్న కాంగ్రెసువాదుల కార్యాలయంపై దాడిచేసి ఘటనకార్యకర్త శ్రీ నరసయ్య, వైశ్యే కార్మికుడు శ్రీ పోకల గోపాలం తదితరులను భాదారు తర్వాత తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కొండపల్లి గోపాలరావుగారిని చంపేందుకు ఈ దుండగులు పిరికోసం గాలించారు.

పరిస్థితి చేయిదాటకమునుపే ప్రభుత్వం కోర్కెం కల్పించుకొని దుండగులను అదుపులో పెట్టాలని తాలూకాకమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి ఒక ప్రకటన చేశారు. (వి. వి)

అణుబాంబు నిషేధంపై భారత శాంతిసమితితీర్మానం

మేజర్ జనరల్ సోఢే వివరణ

న్యూఢిల్లీ, జూన్ 26

అణు, ఉదజని బాంబు ప్రయోగ చర్యలను నిరమించవలసిందిగా అఖిల భారత శాంతిసమితి, బ్రిటన్, అమెరికా, రష్యాలకు విజ్ఞప్తి చేసిందని అఖిల భారత శాంతిసమితి ఉపాధ్యక్షులు మేజర్ జనరల్ సోఢే నేడొక పత్రికా గోష్ఠిలో వివరించారు. శ్రీ సోఢే తన గోష్ఠిలో ఇలా అన్నారు

"మా తీర్మానం కాపీలను ఆయా దేశాల రాయబారులకు అందజేశాము. ఆ తీర్మానాన్ని తమ ప్రభుత్వాలకు పంపుతామని రాయబారులు మాకు తెలియజేశారు.

"అణుబాంబు నిషేధానికై భారత ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలందరూ బలపరచవలసి ఉంటుంది. అణుబాంబు విషయమై యావత్ సమాచారాన్ని పుస్తక రూపంలో ప్రజలకు అందజేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించటం హర్షణీయం. అణుబాంబుప్రమాదాన్ని ప్రజలు గుర్తించటానికి ఇదిఎంతో తోడ్పడగలదు" అని శ్రీ సోఢేతనగోష్ఠిలో తెలియజేశారు.

చీరాల మున్సిపల్ ఎన్నికల నిలుపుదల

చీరాల, జూన్ 27

చీరాల మునిసిపల్ కౌన్సిలుకు పోటీలేకుండా ఎన్నికైన వార్డులకు తప్ప మిగతా వార్డులలో ఎన్నికలన్నీ మళ్ళీ ఉత్తర్వులు చేసేవరకు నిలుపుదేయవలసిందిగా గుంటూరు నుంచి ఆంధ్ర హైకోర్టు వారు చీరాల మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎస్. సీతారామయ్యశాయుడు గారి పేర టెలిగ్రాం పంపించారు ఈ టెలిగ్రాం మేరకు ఆయన పోటీ లేకుండా ఎన్నిక అయినవారి విషయం తప్ప మిగతా వార్డులలో ఎన్నికలను నిలుపుదలచేస్తూ ఉత్తర్వు జారీచేశారు.

ఐస్లాండ్ ఎన్నికల్లో అమెరికన్ వ్యతిరేక పక్షాల విజయం

కోపెన్‌హేగన్, జూన్ 25

ఐస్లాండ్ జనరల్ ఎన్నికలలో అమెరికన్ విధానాలను వ్యతిరేకించే అభ్యుదయ వాదులకు, వారితో ఎన్నికల ఒప్పందంగలసోషల్ డెమొక్రాట్లకు కలిసి 25 సీట్లు లభించాయి. వీటిలో అభ్యుదయ వాదులకు 17, సోషల్ డెమొక్రాట్లకు 8 వచ్చాయి.

అమెరికన్ స్థావరాల తొలగింపు విషయంలో కాంత సమ్మతిగా ప్రవర్తించాలనే స్వతంత్రులు పార్టీకి 19 స్థానాలు వచ్చాయి. మొత్తం పార్లమెంటులో 21 స్థానాలుండేవి.

పీపుల్స్ అలయన్స్ పార్టీకి 8 స్థానాలు వచ్చాయి. మొత్తం 52 స్థానాలు.

డల్లెస్ ఆందోళన

వాషింగ్టన్‌నుంచి వార్తలను బట్టి, అమెరికన్ విదేశాంగమంత్రి డల్లెస్ రిపబ్లికన్ సెనేటర్ల సమావేశంలో ప్రసంగిస్తూ, అమెరికన్ సైన్యాలను తొలగించాలనే పార్టీలు ఐస్లాండ్‌లో విజయం పొందినందున, అక్కడ, ఇతర స్థావరాలలోకూడా అమెరికన్ సైన్యాలను తగ్గించవలసి వుంటుందని అభిప్రాయం వెలిబుచ్చారట.

ఐస్లాండ్ లాంటి చిన్న దేశంలో నేడున్న అమెరికన్ సేనల సంఖ్య, అమెరికాలో 60 లక్షలుంది విదేశ సేనలకు సమాన మౌతుందని డల్లెస్ పేర్కొన్నారట.

ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన సెనేటర్ బ్రిడ్జెస్ తర్వాత విలేఖరులతో మాట్లాడుతూ, ఐస్లాండ్‌నుంచి అమెరికన్ సేనలన్నింటినీ ఉపసంహరించడం అవసరమా అనే విషయమై డల్లెస్ మౌనం వహించారని చెప్పారు. అక్కడ ఓటింగ్ ఫలితాలను బట్టి, అమెరికన్ సేనలను తగ్గించడం మాత్రం తప్పదని ఆయన చెప్పాడన్నారు. ఇతరా ఇతర స్థావరాలలో కూడా సేనలను తగ్గించడం అవసరం కావచ్చునన్నారట

తాతా కంపెనీకి ప్రపంచ బ్యాంకు రుణం

అధికార ప్రకటన

పారిస్, జూన్ 26

తాతా ఇనుము ఉక్కు కంపెనీకి ఏడున్నరకోట్ల డాలర్ల రుణాన్ని అంతర్జాతీయ బ్యాంకు నేడు ఆమోదించినట్లు పారిస్‌లోని బ్యాంకు కార్యాలయం ప్రకటించింది

ఇంతపెద్ద రుణాన్ని ఆసియాలో ఎవ్వరికీ బ్యాంకు ఇవ్వలేదు పారిశ్రామిక సంస్థలకు కూడా ఇంత ధనం ఇచ్చిన ఉదాహరణలేదు (ఈ రుణం వివరాలను లోగడ ప్రకటించి వున్నాం-సం॥)

నెహ్రూ-టిటో-నాజర్ సంప్రతింపులు

బ్రియానీదీవిలో జరుగుతాయని అభిజ్ఞవర్గాల ఊహ

కైరో, జూన్ 26

జూలై 18 వ తేదీని ఈజిప్ట్ అధ్యక్షుడు నాజర్ యుగోస్లావియా వెళ్తారనీ, అక్కడ బ్రియానీ దీవిలో జరిగే నెహ్రూ - టిటో సంభాషణల్లో వారు కూడా పాల్గొంటారనీ, అక్కడ నుండి నెహ్రూతో కలిసి 19 వ తేదీని కైరోకు తిరిగివస్తారనీ, నాజర్‌కు సన్నిహితంగా ఉండే వారి వలన తెలుస్తూంది.

యుగోస్లావియా నాజర్ ప్రయాణం గురించి రేపు బెల్‌గ్రేడ్‌లోనూ, కైరోలోనూ ఒకేసారి సంయుక్త ప్రకటన జరుగుతుందని అనుకుంటున్నారు.

నాగప్రాంత పరిస్థితి

ఉన్నతాధికారులతో త్వరలో శ్రీ పంత్ చర్చలు

గౌహతి, జూన్ 26

కేంద్ర హోం శాఖా మంత్రి పండిత గోవిందవల్లభపంత్ ఈ వారాంతంలో అస్సాం వెళ్

సంపాదక లేఖలు

బోర్డు హైస్కూళ్ళలో పరీక్షా ఫలితాలు

మహాశయా!

జిల్లాబోర్డు హైస్కూళ్లలో మంచి అనుభవం, సమర్థతగల్గిన పంతుళ్లు లేబొరేటరీలు లేకుండగ పరీక్షా ఫలితాల ప్రయోజనాలు స్కూళ్లకంటే మిక్కిలి హీనదశలో వున్నవి మాష్టర్లు పరీక్షలు ప్యాసుఅయి, కాకుండానే వుద్యోగంలోకిరావటం, నెలలు గడిచినప్పటికీ పాఠ్యపుస్తకాలు రాకపోవటం, భాషీలను త్వరితంగా భర్తీ చేయలేక పోవటం, అర్ధాంతరంగా పంతుళ్ళను బదిలీలు రావటం ఇలాంటి కారణాలతో పరీక్షాఫలితాలు పడిపోతున్నవి ఉదాహరణకు పొన్నెకల్లు బోర్డు హైస్కూలు చూడండి మార్చి పరీక్షకు 80 మంది కూర్చుంటే ఒక్క విద్యార్థి మాత్రమే ప్యాసు అయ్యాడు ఇంగ్లీషు, సైన్సు, లెక్కలు సబ్జెక్టులలో దాదాపు అందరూ తప్పినవాళ్లే, ఈ జిల్లాబోర్డు పాలనలో యింకా ఎన్ని హైస్కూళ్లలో ఈ విధంగా పరీక్షాఫలితాలు పడిపోయి వున్నవో, కనక ఇకనైనా జిల్లాబోర్డువారు శ్రద్ధగా వ్యవహరించి అన్ని సబ్జెక్టులకు భూంచి అనుభవంగల పంతుళ్ళనుపెట్టి పరీక్షాఫలితాలు బాగారావటానికి సహాయ పడవలసిందిగా కోరుకున్నాను.

ఇట్లు,
యస్ ఆర్ కె శర్మ,
పాస్టెళ్లు

ఆంధ్ర ప్రభుత్వము- విద్యావిధానము

మహాశయా!

ఆంధ్రప్రభుత్వము సంకల్పించిన కొత్త ఫారం కోర్సులు అనుకున్న విధంగా కాకుండా వాయిదా వేసుకోవడం మన విద్యాభివృద్ధి నిరోధనకు మొదటిమెట్టు పోలే యీ మధ్య ముఖ్యమంత్రి మూడవ ఫారం వరకు ఉచిత విద్యాబోధన కలిగిస్తామని ఆశ కలిగించి మరల దానిని మొదటి ఫారంవరకు మార్చింది

ఇది ఇలా ఉండగా ఈ సంవత్సరం కొత్త ఫారం జూపు విద్యార్థులను వుత్తీర్ణులను చేయు సందర్భంలో తీరని విధించిన కట్టుబాట్లను పరిశీలిస్తే చాలా కలవరపడవలసి వస్తుంది ఏవిధమైన శాస్త్రీయత లేక హిందీలో తప్పునిసరిగా మార్కులు 15 మార్కులు మిత్తం ధర్మ చేయటం విచారం

ప్రతి సంవత్సరం మాతృభాషా హైస్కూళ్లలో కేరళ కోడే వారికి మూడవ ఫారంలో పరీక్షలు జరిపేవారు కాని యీ సంవత్సరం అకస్మాత్తుగా మూడవ ఫారం పరీక్షలు లేకుండా కొత్త ఫారం మాత్రమే ఇవ్వదలుస్తున్నారు 3 వ ఫారంకోసం వున్నద్దులైన విద్యార్థులు గత్యంతరం లేక 2 వ ఫారం పరీక్షలే వ్రాయవలసి వచ్చింది వీరికి కూడా హిందీలో మార్కులకి 15 మార్కులు కలుపుకోవలసియుంటుంది

రెండవఫారం తప్పిన విద్యార్థికి వచ్చే సంవత్సరము పరీక్షలు లేక పోతే మరొక మూడు సంవత్సరాలు పెట్రిక్ బోర్డు తీసివేయుటకు చేయుచున్న సన్నాహాన్నుల్ల అక్కడ గమనించ ధర్మని ఆందుచేత ఇలాంటి సమస్యలను విద్యార్థులపై వుద్ధి విద్యకు స్వస్తి చెప్పునట్లు చేయుటం తగదు విద్యార్థులకు న్యాయము కలుగచేయవలసిందిగా మర్యాదపూర్వకంగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ వున్నాను.

ఇట్లు,
ఎస్. వి సుబ్బారావు,
పెదఆవుటపల్లి, కృష్ణాజిల్లా

వైరా గ్రంథాలయ దుస్థితి

మహాశయా,

మధిరతాలూకా వైరా, చుట్టుప్రక్కల 20 గ్రామాలకు సెంటరు వ్యాపార కేంద్రమేగాక కమ్యూనిటీ ప్రాజెక్టు కేంద్రము కూడాను ఇక్కడ దాదాపు 8 సంవత్సరముల క్రితం గ్రంథాలయం స్థాపించబడింది కొన్ని సంవత్సరాలు గ్రంథాలయం పక్రమంగానే నిర్వహింపబడింది గ్రంథాలయ నిర్వహణమునకు ఒక కమిటీ ఉంది పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడని మొదలుకొని ఇంకా అనేకమైన పదవులలో తలదూర్చియున్న శ్రీ లగడపాటి లక్ష్మీనరసయ్యగారు గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు అంటేత కొంతకాలమునుండి యీ గ్రంథాలయాన్ని తెరచేయనవుడుగాని దని మంచిచెడ్డలు ఆలోచించేవారు గాని కనబడుటలేదు గ్రంథాలయాలులేనివోట్ల స్థాపించుటకు ప్రజానాయకులు, గ్రంథాలయోద్ధారకులు అహర్నిశలు పాటుబడుచున్న యీ రోజులలో వైరాలో వున్న గ్రంథాలయం పాడుపడివుండటం చాలా విచారకరం. కనక గ్రంథాలయ అధ్యక్షులు గ్రంథాలయాభివృద్ధిని శాంక్షించి వెంటనే నూతన కమిటీ ఎన్నికలు జరిపించి, వలసిన ఆర్థిక సహాయాన్ని సేకరించి, గ్రంథాలయాన్ని పునరుద్ధరిస్తారని ఆశిస్తున్నాను

ఇట్లు,
గ్రంథాలయాభిమాని,
వైరా

వెట్టి చేయనందుకు గ్రామాధికార్ల కక్ష

మహాశయా,

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా బోనేపూడి గ్రామాధికార్లు ఈ గ్రామనౌకర్లు అనుసరించి ఒక వెట్టి మనుసబు, కరణంగార్ల స్వంతపని చేయలేదని అగ్రహంతో, అతను నౌకరీలోనికి రావడంలేదని, ఇంకా ఏకేవో అబద్ధపు రిపోర్టులు పైవారికి పంపి, పైవారి వుత్తర్వులు లేకుండానే తమ యిష్టాను సారం జాబులు పంపుతూ తీరం ఆపుదల చేశారు. అందుమీదట తహశీల్దారు వారు విచారించి న్యాయాన్ని కనుగొని ఆ వెట్టికి యివ్వబడిన తీరం యిప్పించారు

దానిమీదట మనుసబు, కరణంగార్లకు అతి అగ్రహంతో 1956 మే నెల తీరం బిల్లు అసలే వ్రాయకి అందం తీరాలు అనగా వెట్టి, మొరాదులు అనుసరికికూడా నిలుపుదల చేశారు

వెట్టి, మొరాదులకుభూములులేవు కేవలం జీతం జరగడంలేదు వీరి మీద ఆలకించేవారులేరు. వీరువారు పూర్తిగా కష్టి

ఇట్లు
బి బి రాఘవయ్య
బోనేపూడి

బుమ్మం కాలేజి స్థాపనకు రు 50 వేలు

భద్రాచలం దేవస్థానం కమిటీ తీర్మానం

భద్రాచలం, జూన్ 26

భద్రాచలం దేవస్థానం కమిటీ మొన్న సాయంత్రం సమావేశమై, దేవస్థానం నిల్వనిధినుండి 50 వేల రూపాయలను బుమ్మం కాలేజి స్థాపనకు విరాళంగా ఇవ్వాలని, రామదాసు బహూకరించిన "పచ్చల పతకం" మొదలైన నగలను హైద్రాబాదులో అమ్మాలని తీర్మానాలు చేసింది ఈ రెండు తీర్మానాలను అమలుజరపడానికి దేవాలయాధికారులకు అధికారం ఇచ్చింది.

దీనిపై స్థానికులూ ఆందోళన చెందుతున్నారు దేవస్థానం నగలు, డబ్బు వేరే ప్రాంతానికి తీసుకొని వెళ్ళకూడదని వారు హెచ్చరిస్తున్నారు ఆంధ్ర, హైద్రాబాదు రాష్ట్ర మంత్రులకు, కేంద్ర మంత్రులకు ఆక్షేపణపత్రాలు పంపారు

దేవస్థానం నిధులాభద్రతలో వుంది ఇక్కడ పని చేసే ఉద్యోగులకు తక్కువ జీతాలు ఇస్తున్నారు ఏజన్సీలో విద్యాభివృద్ధి లేదు వీటిని చక్కబరచడానికి దేవస్థానం డబ్బు, నగలు ఉపయోగించాలని స్థానికులు వాదిస్తున్నారు. "పచ్చల పతకం" శ్రీ త్యాగరాజుగారిది కాబట్టి దానిని అమ్మకుండా పదిలపరచాలని కోరుతున్నారు తిరుపతి దేవస్థానం డబ్బు ఆ విశ్వవిద్యాలయానికి వెచ్చిస్తున్న విషయం గుర్తు చేస్తున్నారు భద్రాచలం దేవస్థానం సొమ్మును మన్య ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఖర్చు పెట్టవలసిందేకాని, ఇతరత్రా వెళ్ళనివ్వకూడదంటున్నారు

పార్టీ నిధికి పెండ్లి కానుక

తాడిపత్రి, జూన్ 23

తాడిపత్రి తాలూకా చొక్కలూరు గ్రామంలో జరిగిన తమ వివాహసందర్భంలో శ్రీ కేశవరెడ్డిగారు కమ్యూనిస్టు పార్టీ నిధికి రు 40/ విరాళంగా ఇచ్చారు

పంచాయితీ ఎన్నికలు

మరికొన్ని గ్రామాల ఫలితాలు

నల్సాపుర

నల్సాపుర, జూన్ 25

నల్సాపురగొదావరిజిల్లా నర్సాపురం తాలూకా యీ దిగువ గ్రామాల్లో ఇటీవల పంచాయితీ ఎన్నికలు జరిగాయి

మొగల్తూరు

మొగల్తూరు పంచాయితీబోర్డుకు ఈ క్రిందివారు అభ్యర్థులుగా ఎన్నికయారు

శ్రీయుతులు పెమ్మాన్సు రంగరాజు, అనంతపల్లి లక్ష్మీనరసింహం, నర్సింహమూర్తిరాజు (కార్లపూడి), మామిడిశెట్టి వెంకటరత్నం, కడలి సూరన్న, తాటాల నర్సింహస్వామి, కుక్కల కృష్ణమూర్తి, ఇంజేటి సూర్యయ్య, మద్దూరి సుందరావు, పిప్పళ్ళ సత్యనారాయణమూర్తి, పులపర్తి లక్ష్మీనారాయణమూర్తి, వుద్దగిరి కృష్ణారావు, అయితం వెంకటరత్నం, పంపన వెంకన్నగార్లు

లక్ష్మణేశ్వరం

లక్ష్మణేశ్వరంపంచాయితీకి శ్రీయుతులు బాగంటి శేషయ్య, కవుపు సూరన్న, గంటా గోసులు, కక్కల కృష్ణమూర్తి, కాలం వీరాస్వామి, తెలగంశెట్టి రత్తయ్య, గన్నాబత్తుల అంజనేయులు, పడింపల్లి నర్సింహరాజు, యర్రంశెట్టి శ్రీరామమూర్తి గార్లు ఎన్నికయారు

లింగనబోయినచర్ల

లింగబోయినచర్ల పంచాయితీకి శ్రీయుతులు కొట్టు సూరయ్య, పులపర్తి వీరాస్వామి, బొక్కా రామన్న గణపాబత్తుల నరసింహమూర్తి, కటకంశెట్టి మార్రాజు, కటకంశెట్టి వీరరాఘవులు, జల్లి వెంకటేశ్వర్లు, కొల్లబత్తుల వీరేశుగార్లు ఎన్నికయారు

పోడూరు

పోడూరు పంచాయితీకి క్రిందివారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు

శ్రీయుతులు డాక్టరు పోడూరు రామారావు, రుద్రరాజు నర్సింహరాజు, రుద్రరాజు కృష్ణంరాజు, కోమారి సత్యవీరాభరామరాజు, రుద్రరాజు బంగారురాజు, రుద్ర సూర్యనారాయణరాజు, యీడి స్టీవెన్, యర్రంశెట్టి సత్యనారాయణ, చెల్లబోయిన చినసత్యయ్యగార్లు

చించినాడ

చించినాడ పంచాయితీకి ఈ క్రిందివారు యెన్నుకోబడ్డారు రెండు వార్డులలో మాత్రం పోటీ జరిగింది

వంటపల్లి జాకభూషణం, రుద్రరాజు రామరాజు, మల్లుల గాలీబు, నల్లిమందులు (రి) రుద్రరాజు సత్యనారాయణరాజు, చిలువూరి సత్యనారాయణరాజు, పొత్తూరి లక్ష్మీపతిరాజు, పొత్తూరి బుచ్చిరాజుగార్లు

ఉల్లంపర్రు

ఉల్లంపర్రు పంచాయితీకి శ్రీయుతులు మద్దాలి రామన్న, పిండి సూర్యనారాయణ, మాచెర్ల సింహాచలం, ఏలూరి వెంకన్న, లేగేళ్ల పెద వెంకట్రామరాజు, తమ్మిరెడ్డి పుల్లయ్యగార్లు మరొకరు ఎన్నికయారు

ఆనూరు

తూర్పు గోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా ఆనూరు పంచాయితీ బోర్డులో శ్రీయుతులు నిడదవోలు పెట్లబుచ్చి వెంకటసీతారామయ్య, దువ్వ క్రిష్ణయ్య, కట్టుబోయిన వీరన్న, కూనపురెడ్డి జగ్గారావు, వల్లూరి వెంకయ్య, నూతిలట్టు వెంకయ్య (రి), ఆలమూరు వెంకట్రామయ్యగార్లు ఎన్నికయారు

వురుటూరు

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా వురుటూరు పంచాయితీకి శ్రీయుతులు ముద్దిపెద్ది సంజీవరావు, చింతా వెంకటేశ్వరరావు, కారుమూరి వెంకటాద్రిరెడ్డి, పెన్సు చింతాలు, సూదులగుంట ఏసుపర్థసరావు, మస్తీ రామయ్య, గుంటూరు భిక్షంగార్లు ఎన్నికయారు

బోగోలు పంచాయితీ

అధ్యక్షుని ఎన్నిక

నెల్లూరుజిల్లా కావలి తాలూకా బోగోలు (బిట్రగుంట) గ్రామపంచాయితీ అధ్యక్షులుగా శ్రీ అక్కరాజు వెంకట కృష్ణయ్య (కమ్యూ), శ్రీమతి అధ్యక్షురాలిగా శ్రీమతి మునగాల పెంచలమ్మ (కమ్యూ) గార్లు ఏకగ్రీవంగా ఎన్నికయారు

అధ్యక్షుడు బిపెన్ బోవర్ని శుక్రవారంగాని, శనివారంగాని ఆస్పత్రినుంచి విడుదల చేస్తారు

వరంగల్ సభలో గౌడ నాయకుల దురాలోచన

గీత కార్మికసంస్థను ప్రభుత్వ చెప్పుచేతల్లో ఉంచేందుకు కుటిల యత్నం

(విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి)

వరంగల్, జూన్ 25

ఆంధ్ర-తెలంగాణాలోని గీత పనివారల సంస్థను ప్రభుత్వం చెప్పుచేతల్లో ఉంచేందుకు కొందరుచేసిన ప్రయత్నం ఇచ్చట జరిగిన ఆంధ్ర-తెలంగాణా గౌడ మహాసభలో బహిర్గత మయింది

ఆంధ్ర - తెలంగాణా ప్రాంతాల విలీనీకరణతో బాటు రెండు ప్రాంతాల్లోను యింతవరకు విడివడివున్న 40 లక్షల గీతకార్మికుల వుద్యమాలను సమైక్యంచేసే వుద్దేశంతో గీత కార్మిక మహాసభ 28 న వరంగల్ నగరంలో శ్రీ లాజీ హాలులో ప్రారంభమైంది ఉభయ రాష్ట్రాల నుంచి సుమారు 3 వందలమంది ప్రతినిధులు, సంఘ కార్యకర్తలు, వుద్యమ ప్రముఖులు హాజరయ్యారు కామన సభ్యులు శ్రీ బుచ్చయ్యగారు సభను ప్రారంభించారు

తెలంగాణాలో మద్యనిషేధం

తెలంగాణ ప్రాంతంలోను మద్యనిషేధం చట్టం ప్రవేశపెట్టటాన్ని ప్రస్తావించుతూ, "త్రాగుడు మాన్పించినా, గీత మాన్పించరాదంటూ" సభలో ఒక తీర్మానం ప్రవేశపెట్టబడింది ఈ తీర్మానం తీవ్రమైన చర్చలకు, దారితీసింది ఇలాంటి అపసవ్యపు తీర్మానం చేయడం ద్వారా ప్రభుత్వపు తప్పుల తడక మద్యనిషేధ విధానాన్ని బలపర్చడమే జరుగుతుందని, ఆంధ్రలోను ఇతర ప్రాంతాల అనుభవాల దృష్ట్యా మద్యనిషేధాన్ని ఖచ్చితంగా వ్యతిరేకించాలని ఆంధ్ర రాష్ట్ర గీత కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ ఎస్ ఆర్ దాట్ల, హైద్రాబాద్ రాష్ట్రగౌడ జనసంఘ ఉపాధ్యక్షులు శాసనసభ్యులుఅయిన శ్రీ బి ధర్మభిక్షంగార్లు సమిష్టిగా సవరణ ప్రతిపాదించారు సభలో పలువురు మద్యనిషేధాన్ని వ్యతిరేకిస్తూకూడా ప్రసంగించారు

తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించిన పలువురు గౌడ జనసంఘ కార్యకర్తలు, లోక్‌పార్టీకి చెందిన గీత ప్రతినిధులు (ఆంధ్ర) కూడా ఒకప్రక్క ఆంధ్రలో నిషేధం విఫలమైందని, నిరుద్యోగాన్ని ప్రభుత్వం అరికట్టలేకపోయిందని అంగీకరిస్తూనే, మద్యనిషేధ చట్టం రావడం తప్పని సరిఅట్టి (రాజ్యాంగ చట్టరీత్యా) గత్యంతరంలేదని నీరసమైన వాదనలు చేశారు

తీవ్రచర్చల అనంతరం తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వం మద్యనిషేధం అమలుజరుప బూనడాన్ని తీవ్రంగా నిరసించుతూ, అందరికీ జీవనోపాధులు కల్పించనిదే నిషేధం అమలుచేయరాదని, తక్షణ శాంతియుత చట్టబద్ధపోరాటాన్ని పైకి తీసుకువచ్చిన పరిస్థితుల్ని ప్రభుత్వం కల్పించరాదనుతూ కొన్ని తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు

24 వ తేదీన జరిగిన విషయ నిర్ణయ సభలో శ్రీ ధర్మభిక్షంగారు పాలసీ ప్రకటన తీర్మానాన్ని ప్రతిపాదించారు అధికారిక పూర్వకరణగా సమావేశ కార్యకర్తలు అట్టి తీర్మానాన్ని తయారు చేయడానికి పూనుకోలేదు ధర్మభిక్షంగారు తాము స్వయంగా వివిధ జిల్లా ప్రతినిధులతో కలిసి చర్చించి రూపొందించిన తీర్మానాన్ని సంయితం ప్రతిపాదించుటకు అధ్యక్షుడు తీవ్రంగా వ్యతిరేకించారు చర్చకు పెట్టిన యీ తీర్మానంపై ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోకుండానే అధ్యక్షుడు సభా సమస్యను తీసుకున్నారు

అధ్యక్షుడుగా సభను నిర్వహిస్తున్న శ్రీ బుచ్చయ్యగారు కొత్త రాష్ట్రంలో సమైక్య గీత సంఘం నిర్మించబడేవరకూ హైద్రాబాద్ గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీ బిరక్ లింగయ్య అనేవారిని సమావేశకర్తగా నియమించి వారు అవసరమని తలచే సభా సభ్యులను నామినేట్ చేసుకునే అధికారాన్ని దఖలుపరుస్తూ ఒక శాశ్వతి కమిటీని ఏర్పాటు చేస్తున్నామని అధ్యక్షస్థానంనుండి ప్రకటించి సభను ముగిస్తున్నట్లు చెప్పి సభాధ్యక్షులు వెళ్లిపోయారు ఇది కేవలం ప్రజాస్వామిక విరుద్ధమని, ప్రతినిధులు తీవ్రంగా నిరసించినా వినేవారు లేకపోయారు

తర్వాత ఖమ్మం, నల్లగొండ, వరంగల్, నిజామాబాద్, కరీంనగరు, ఆదిలాబాదు జిల్లాలనుండి వచ్చిన సుమారు 100 మందికి పైగా ప్రతినిధులు శ్రీ ధర్మభిక్షంగారి అధ్యక్షతన సమావేశమై మహాసభాధ్యక్షులు శ్రీ బుచ్చయ్యగారి నిరంకుశ దోరణిని తీవ్రంగా నిరసిస్తూ తీర్మానం చేశారు త్వరలోనే వుభయ ప్రాంతాల గీత కార్మికుల మహాసభ జరిపించి వుమ్మడి కమిటిని క్రమబద్ధంగా యేర్పాటు చేసుకోవాలని తీర్మానించారు

తెరవెనుక భాగవతం

ఉభయ ప్రాంతాల గీత కార్మికులను ఒక కేంద్రపాయకత్వం క్రిందకు సమీకరించడానికి జరిగిన ఈ తొలి ప్రయత్నం పైవిధంగా విఫలమవడానికి తెరవెనుక చాలా తతంగం వున్నట్లు తెలుస్తున్నది

మహాసభ యేర్పాటుచేసిన హైద్రాబాద్ గౌడసంఘ ప్రముఖులు, ఆంధ్రలోని గీత కార్మికుల అభిమానాన్ని చూరగొన్న ఆంధ్రరాష్ట్ర గీత కార్మిక సంఘాన్ని (శ్రీ యస్ ఆర్ దాట్ల అధ్యక్షులు) గుర్తించడానికే నిరాకరించారు ఇందుకు సర్దార్ గౌతు లచ్చన్నగారి ప్రోద్బలమే కారణమని చెప్పబడుతున్నది

గీతకార్మికుల ప్రయోజనాలకే విరుద్ధంగా మద్యనిషేధ చట్టాన్ని అమోదించడానికి మహాసభా నిర్వాహకులు పూనుకోవడం, గత మాసంలో హైద్రాబాద్ రాష్ట్రగౌడ సంఘం చేసిన తీర్మానానికి విరుద్ధం, ఈ సమావేశంతర్వాతవీరుకొంచా వెంకటరంగారెడ్డి, తదితర మంత్రులవద్ద మొఖమాట పడి ప్రభుత్వ విధానాన్ని బలపరుస్తామని హామీ యిచ్చి, కొంచా వెంకటరంగారెడ్డి, బూర్గుల రామకృష్ణరావు, పల్లెర్ల హనుమంతరావు, గౌతు లచ్చన్న గార్లను మహాసభకు ఆహ్వానించారు కాగా గౌతు లచ్చన్నగారు మరో అడుగు ముందేసి శ్రీ ఎస్ ఆర్ దాట్ల అధ్యక్షులుగాగల ఆంధ్ర రాష్ట్ర కల్లుగీత కార్మికసంఘంతో యెలాంటి పొత్తు పనికిరాదని మడ్డు పెట్టారట

హైద్రాబాదు రాష్ట్ర గౌడజన సంఘనాయకులలో ముఖ్యులైన శ్రీ కాశీనాథం, యం బుచ్చయ్య, బిరక్ లింగయ్య, నరహరిగౌడ్ మొదలగు వారు ప్రభుత్వ మద్యనిషేధ విధానాన్ని బలపరుస్తూ 'గౌడ' పత్రికలో ఇటీవల వ్యాసాలు వ్రాయడం ప్రభుత్వానికి మెప్పు రాండాలు సమర్పించడంలో గల అంతర్యంకూడా నని స్పష్టమౌతోంది

ఈ మహాసభద్వారా గీత కార్మిక రంగంలోవున్న వివిధ నాయకుల నిజస్వరూపాలు బట్టబయలు కావడంతో మహాసభకు వచ్చిన ప్రతినిధుల్లో తీవ్రమైన సంచలనం కలిగింది కాగా సమైక్య వుద్యమాన్ని నిర్మించుకొని తమ వృత్తిని రక్షించుకోవడానికి పూనుకోవాలనే దీక్షకూడా బలపడింది

విజయవాడలో బహిరంగసభ

విజయవాడ, జూన్ 27

'పంచశీల' ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో రేపుసాయంత్రం 6 గంటలకు భారత - చైనా మిత్రమండలి ఆంధ్ర శాఖవారు విజయవాడ రామమోహన గ్రంథాలయం హాలులో బహిరంగసభ ఏర్పాటుచేశారు

శ్రీయుతులు దోర్బల శేషాద్రి శాస్త్రి బి ఎ, బి ఎల్ (తమచైనా పర్యటన అనుభవాలను వివరిస్తారు) డాక్టరు టి వి ఎస్ చలపతిరావు, డాక్టరు ఉప్పుల లక్ష్మణరావు, పిఠాపురపు కృష్ణమూర్తి, తమ్మిన పోతరాజు, వై కాలంగోటయ్యగార్లు ప్రసంగిస్తారు సభకు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అధ్యక్షత వహిస్తారు

బి ఏ డిగ్రీ పరీక్షా ఫలితాలు

రాయలసీమ ప్రాంతం

కాశీపురం, జూన్ 25

1956 మార్చి నెలలో ఆంధ్ర యూనివర్సిటీ తరఫున మద్రాసు యూనివర్సిటీవారు రాయలసీమ ప్రాంతంలో బి ఏ డిగ్రీ కన్నారా పరీక్షలు నడిపించారు ఆ పరీక్షలలో యీ దిగువ రిజిస్టరు నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు

బి ఏ డిగ్రీ

పార్టు 1 - ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ లిటరేచర్

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి లేదు
తృతీయశ్రేణి 2 5 7 8 19 22 37 39 40 41 42 44 45 71 72 74 75 77 78 80 82 83 84 85 88 89 94 103 110 118 119 120 140 143 144 145 146 148 149 150 151 158 43 105 నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు ఆపివేయబడ్డాయి

పార్టు 2 - సెకండ్ లాంగ్వేజ్

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి లేదు
తృతీయశ్రేణి 71 90 91 92 140 155 156 157

పార్టు 3 - ఆప్షనల్ గ్రూప్స్

గ్రూప్ (1 - బి) మెథమేటిక్స్

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి 1 95
తృతీయశ్రేణి 3 4 6 7 8 12 14 15 17 94 100 101

గ్రూప్ (11) మెథమేటిక్స్

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి లేదు
తృతీయశ్రేణి 22 28 30

ఫిజిక్స్ (మెయిన్) లేదు

కెమిస్ట్రీ (మెయిన్)

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి 108 109
తృతీయశ్రేణి 82 మాత్రమే 105 106 నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు ఆపివేయబడ్డాయి

జువాలజీ (మెయిన్)

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి లేదు
తృతీయశ్రేణి 110 115

గ్రూప్ (IV బి)

ఎకానమిక్స్ అండ్ హిస్టరీ

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి లేదు
తృతీయశ్రేణి 40 45 53 55 56 58 60 63 67 69 119 127 128 133 135

43 వ నంబరు గల అభ్యర్థి ఫలితం ఆపివేయబడింది

గ్రూప్ (IV డి) ఇస్లామిక్ హిస్టరీ లేదు

బి ఎస్ సి డిగ్రీ

పార్టు - I 29 30 31

పార్టు - 2

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి 5 6 27 28 40 49
తృతీయశ్రేణి 3 8 9 11 15 19 22 29 37 38 39 43 50 51

బి కాం డిగ్రీ

పార్టు - 1 ఇంగ్లీషు 6 8

పార్టు 2- సెకండ్ లాంగ్వేజ్ 7 18 19 20

పార్టు 3

ప్రథమశ్రేణి లేదు
ద్వితీయశ్రేణి లేదు
తృతీయశ్రేణి 10 మాత్రమే

ప్రజాకంటకుడైన సైప్రస్ జడ్జిపై గ్రీక్ దేశభకుల దెబ్బ

నికోసియా, జూన్ 25

సైప్రస్ సీనియర్ జడ్జి అయిన దెర్నాడ్ పాను గ్రీక్ దేశభక్తులు నేడు తుపాకితో కాల్చి గాయపరిచారు మేలో ఉరితీంబడిన ఆండ్రియాస్ డిమిట్రియాస్‌లాంటి అనేకమంది గ్రీకుదేశభక్తులకు నిర్దాక్షిణ్యంగా ఉరిశిక్షలు విధించిన జడ్జి ఇతను

భవళగిరి శిఖరాన్ని ఎక్కాలని అర్జంటీనా దళం చేసిన ప్రయత్నం విఫలమైంది

కడప డివిజన్‌లో 96 గురు హైవేస్ మేస్త్రీల తొలగింపు

కడప, జూన్ 25

కడప డివిజన్‌లో 96 మంది హైవేస్ మేస్త్రీలను కొందరు కేసుల్ల కారణాలు, ఫిట్టర్లు, అసిస్టెంటు యింజినీర్లను తొలగించినట్లు తెలియవచ్చింది

వీరందరూ అయిదారు సంవత్సరాలు సర్వీసు కలవారు కొందరికి వయసు మీరిపోయింది ఇతరులకు వీరిని పనిలోకి తీసుకోవాలే గనుక స్థానికులు లేవు

కొన్ని మాసాలుగా అయిదు లారీలను పెద్దలూరు నలుదెట్టారు రోడ్డు రోలర్లు ఎక్కడవున్నవి అక్కడే వున్నాయి

గ్రామోద్యోగి జీతాలు రు 60 లకు పెంచాలి

నందిగామ తాలూకా గ్రామోద్యోగీయ సభ తీర్మానం

నందిగామ, జూన్ 24

ప్రభుత్వం ఇప్పుడు గ్రామోద్యోగులకిస్తున్న జీతం చాలడంలేదనీ, ఇకనుండి గ్రామోద్యోగికి రు 60 లు, నౌకరుకు రు 30 లు ఇవ్వాలని కోరుతూ నందిగామ తాలూకా గ్రామోద్యోగీయ సంఘ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు

నందిగామ రామాలయంలో ఈ నెల 20 వ తేదీన ఈసభ జరిగింది చార్టర్డ్ సుందర సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు.

నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు కల్పించిన వైద్య, విద్యా సౌకర్యాలు గ్రామోద్యోగులకుకూడా కల్పించాలని సభవారు కోరారు గ్రామం చిట్టాఫీసులకు పోస్టుమాస్టర్లను నియమించడంలో గ్రామోద్యోగులకు ప్రథమ అవకాశం ఇవ్వాలన్నారు ఎస్టేటుగ్రామాలు, అగ్రహారాలు ప్రభుత్వం తీసుకొన్న తేదీనుండి సైన్యారీ గ్రామోద్యోగులతో పాటు గ్రామోద్యోగులకుకూడ జీతాలు ఇవ్వాలన్నారు పదిహేను సంవత్సరాలక్రితం నిలిపివేసిన స్టేట్ రివర్సైరాల సప్లయి ఇకనుండి జరిపించాలని కోరారు

సభలు సమావేశాలు

ఆంధ్ర ఆయుర్వేద వైద్య మహాసభ

ఆంధ్ర ఆయుర్వేద వైద్య మహాసభ జూన్ 30 వ తేదీన విజయవాడ కెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరుగుతుందని వైద్య మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మహా న్ తెలియజేస్తున్నారు

విజయనగరం చిత్రకళాశాల

విజయనగరం, జూన్ 26

విజయనగర చిత్రకళాశాల జూలై 2 వ తేదీన తెరవబడుతుంది ఈ కళాశాలను రాష్ట్రప్రభుత్వ గుర్తింపు గల చిత్రకళను అభ్యసించగోరే విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ కోరినట్లైతే తమపాలాభిప్రాయం పంపి వివరాలు తెలుసుకోవచ్చునని శ్రీ పైడి రాజుగారు వ్రాస్తున్నారు

బజారు ధరలు

విజయవాడ, జూన్ 27

(మధ్యాహ్నం గం 1, శుక్రవారం)

బంగారం ధరలు

మేలిమి పాలూ	102	8 0
రూపాయి	101	8 0
నగరుకు	68 0 0	వెండి 67 0 0
కిండి 100 తులములకు	172	0 0
1 తులము	1	12 6

ధాన్యం ధరలు

24 పౌండు	24	0 0
కంకసన్నాలు	23	4 0
12 పౌండు	22	12 0
అక్కుళ్ళు	22	12 0
కుసుము	22	8 0
కొబ్బరిపప్పు	22	8 0

నిత్యం ధరలు

24 పౌండు	60	0 0
కంకసన్నాలు	53	0 0
12 పౌండు	51	0 0
అక్కుళ్ళు	51	0 0
కుసుము	50	8 0
కొబ్బరిపప్పు	50	8 0

అవరాల ధరలు

మినుములు 240 పౌ	56	0 0
కందులు	36	0 0
నల్లపెసలు (మోగాలి)	41/	48 0 0
పచ్చపెసలు 280 పౌ	42	0 0
పచ్చపెసలు (పెట్టిన)	40	8 0
పెసరలు (కోకాలి)	39	0 0
పెసరలు (పంజాబు)	34	8 0
ధనియాలు 90 పౌండులు	34	0 0
మిరపకాయలు	82/-	88 0 0
ఆముదాలు		40 0 0
పసిడదార (ఉయ్యూరు)		98 0 0
శెనగ పప్పు	4/	4 5 0
బెల్లం	38/-	36 0 0
పసుపు		1 [illegible]
పెసర్లు		[illegible]
చింతపండు (సులువు)	5/	4 7 0 0
మత్తులు మూటకు (సులువు)	28	0 0
కొబ్బరిపప్పు కిలో	25	4 0
కొబ్బరిపప్పు 177 57 0 0	59	0 0
,, మూటకు సులువు	16	0 0
,, కేజీ 160 పౌ	15	12 0
,, తుడ్డిపిండి 160 పౌ	17	4 0

ఆలిండియా రేడియో ప్రత్యేక కార్యక్రమం

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభను ప్రారంభిస్తూ కేంద్ర సమాచారమంత్రి డాక్టర్ బి వి కేస్కర్ చేసిన ప్రసంగం ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రంనుంచి 28 వ తేదీ ఉదయం 8-15 గంటలకు ప్రసారం చేయబడుతుంది.

రేడియో

జులైనుండి రు 40 కోట్ల మేరకు బియ్యంవిడుదల

తిండిగింజల ధరలను తగ్గించడానికి కేంద్రప్రభుత్వ చర్య

న్యూఢిల్లీ, జూన్ 26

ధాన్యం తరుగుగాఉండే జులై నెలనుండి 40 కోట్ల విలువజేసే బియ్యాన్ని ప్రభుత్వనిల్వలనుండి విడుదలచేస్తామని కేంద్ర ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎమ్ వి కృష్ణప్ప నేడిక్కడ తెలియజేశారు

ఈ విషయంగా నిల్వలను విడుదల చేయడంవలన మార్కెట్‌లో తిండి గింజల ధరలు తగ్గుముఖం పడతాయని ఆయన అన్నారు

గత 14 నెలల్లోనుసహకారసంస్థలు, కమతర మార్గాలద్వారా కేంద్ర ప్రభుత్వం సుమారు 40 కోట్ల రూపాయల విలువగల బియ్యాన్ని మార్కెట్ ధర తగ్గించడంకోసం విడుదల చేసిందని అన్నారు

కంట్రోళ్లరద్దు తర్వాత ప్రభుత్వం తిండిగింజలనిల్వలను జాగ్రత్తచేయడం చాలా విజ్ఞతతో కూడిన పని అని అన్నారు.

ధరలు కిట్టుబాటుకాని స్థితికి దిగజారినప్పుడల్లా ప్రభుత్వం వ్యవసాయదారుల శ్రేయం దృష్టిలో పెట్టుకొని మార్కెట్‌లో ధాన్యాన్ని కొంది.

ధరలు పెరిగినప్పుడు తదనుగుణమైన నిల్వలను మార్కెట్‌కు ధారాళంగా పంపి ధరలు తగ్గుముఖం పట్టేటట్టు చేసింది.

మైసూరు జిల్లాలో డ్యూక్షంగా ఉన్న ప్రాంతాలను పార్లమెంటు, రాష్ట్రపతి పర్యటనలో కలసి ఆకస్మిక పర్యటనచేసి శ్రీ కృష్ణప్ప ఇక్కడకు వేరు తిరిగివచ్చారు.

ఆ ప్రాంతాలలో ఆహారకొరత గానీ, డబ్బుకొరత ఉందని తెలియ లేదు. తిండిగింజ లబ్బాయిగాని కొనడానికి ప్రజల చేతుల్లో డబ్బు లేకనీ, వ్యవసాయ కూలీలకు పనులు లేకనీ, పశువులలో బర్రెలు లేక పోవడమే ఇందుకు కారణమని అన్నారు

తగ్గింపు ధరలకు బియ్యాన్ని అమ్ము కొనని ప్రకటించడంతోనే రాగుల ధరలు గణనీయంగా తగ్గిపోయాయనీ, నిల్వలు బజారుకు వచ్చిన కొలదీ ధరలు తగ్గిపోతాయనీ అన్నారు

రెండు నెలలక్రితం రాగులధర పల్లానికు (100 కేజీలు) రు 22/- ఉంది ఈ నెల ప్రారంభంలో ఆమాంతంగా ఇది రు 30 లు అయి మళ్ళీ ఇప్పుడు ప్రభుత్వ ప్రకటన తరువాత ధరలు తగ్గి పోయాయి

బొంబాయిలో పెనుగాలి, వర్షం

బొంబాయి, జూన్ 26

గత రాత్రినుండి బొంబాయిలో గాలి, వర్షం విపరీతంగా ఉండడంవలన నగరంలోని పల్లపు ప్రాంతాలు నీట మునిగాయి. జల, భూ, విమాన రవాణాదారులకు అత్యంతరా శేర్పడ్డాయి

ఇక్కడ 2½ అంగుళాల వర్షం కురిసింది ట్రాములన్నీ ఆగిపోయాయి. పట్టపు రైల్వేలైను పట్టాలు నీట మునిగి ఉన్నాయి. అందువలఫీసులకు వెళ్లే ఉద్యోగులు రైల్వే స్టేషన్లలో ఎక్కడివారక్కడ ఆగిపోయారు. పల్లపు ప్రాంతాలలోని వీధులలో బస్‌లు తిరగడంలేదు.

కాంతాక్రజ్ విమానాశ్రయంలోని విమానాలు ప్రయాణానికి వీలుగా లేనందున ఒకగంటసుండి మూడుగంటల వరకు ఆగిపోయాయి. ఢిల్లీ, బెంగుళూరులనుండి వచ్చే విమానాలు పూనానగరానికి మళ్లించారు.

అదేవిధంగా బొంబాయి ఓడరేవు కూడా నిర్మానుష్యంగా ఉంది. ఎనుమతి దినుపకులు ఆపుకోలేకపోవడం వలన రెండు రోజులుగా రేవును మూసి వేశారు.

జాగర్పూర్ నుండి మద్రాసు వెళ్ళే విమానం జాగర్పూర్ నుండి 50 మైళ్ళు వెళ్లగానే అక్కడ మేఘాల్లో చిక్కుకుందని కాంతాక్రజ్ విమానాశ్రయానికి తర్వాతనూచ్చింది.

బొంబాయి హార్బరు సమీపంలో 19 మంది జాలరులున్న ఒక బోటు మునిగిపోయింది. వీరందరిని ఒక ఓడ రక్షించింది.

బ్రిటనుకుసోవియట్ వర్తక ప్రతినిధివర్గం

లండన్, జూన్ 26

త్వరలోనే బ్రిటనుకు సోవియట్ వర్తక ప్రతినిధివర్గం ఒకటి వస్తుంది. ఇటీవల బుల్గానిన్, క్రుశ్చేవ్‌లు బ్రిటన్ రావడంవల్ల కలిగిన ఫలితాలలో ఇదొకటి

కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో దర్శకుడానున్న ఒకానొక సమస్యకూ, ఈ ప్రతినిధివర్గం రాకకూ సంబంధం ఉందని అనుకుంటున్నారు.

సోవియట్ యూనియన్ ఒకవైపు తన నిజమైన వర్తకాన్ని చాలా పెద్ద స్థాయిలో పెంపొందించు కోవడమూ, మరొకవంక అదే సమయంలో తన పాయుధ బలాలను తగ్గించుకోవడమూ నేటి అణు యుగంలో అత్యంత ప్రాముఖ్యతగల ఘట్టాల్లో ఒకటనీ, కామన్వెల్త్ ప్రధానులు దీనిని గురించి చర్చిస్తారనీ తెలుస్తుంది.

ముఖ్యంగా వెనుకబడిన దేశాల్లో కమ్యూనిస్టు దేశాలు పశ్చిమ రాజ్యాలతో అర్థికంగా పోటీని ఇంకా తీవ్రం చేస్తున్నాయని బ్రిటనూ, ఇతర పశ్చిమరాజ్యాలూ భావిస్తున్నాయి. కామన్వెల్త్ సమావేశం ఈ విషయమై చర్చిస్తుందట

మున్సిపల్ ఎన్నికలు కాకినాడలో

కాకినాడ, జూన్ 26

86 స్థానాలుగల కాకినాడ మున్సిపాలిటీ ఎన్నిక నేడు శాంతియుతంగా జరిగిపోయింది. ఇందులో బాల్లు పేట్లకు పోటీ లేకుండా ఎన్నిక జరిగిపోయింది. మిగిలిన 82 సీట్లకు చాలా తీవ్రంగా పోటీ జరిగింది దాదాపు నూటికి 60 మంది వోటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో

శ్రీకాకుళం, జూన్ 26

శ్రీకాకుళం మున్సిపాలిటీ ఆరు వార్డులలోను నేడు గాలీబాగా ఉన్న పుటికీ ఓటర్లు వచ్చి తమ ఓట్లను వేశారు

ఆరు వార్డులలోని ఏడు సీట్లలోను కాంగ్రెసు - స్వతంత్ర అభ్యర్థుల మధ్య ముఖాముఖిగా పోరాటం జరిగింది

ఈమున్సిపల్ కౌన్సిల్‌లో మొత్తం 30 మంది సభ్యులకు 18 మంది పోటీ లేకుండా ఇదివరకే ఎన్నిక అయ్యారు ఇందులో కాంగ్రెసు 4 స్థానాలు సాధించింది.

బహుళార్థ సాధక విద్యాలయాలను విరివిగా ఏర్పాటు చేయాలని భారత విద్యావేత్తగోష్ఠి సూచించింది.

స్టాలిన్‌నాటిలోపాలుతొలగి జరక్కుండా చూడాలి

సోవియట్ నాయకులకు ఇటలీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు టోగ్లియాటీ విజ్ఞప్తి

రోమ్, జూన్ 26

స్టాలిన్ హయాములోని నిరంకుశత్వమూ, లోపాలు తిరిగి ఎన్నడూ జరగకుండా ఉండేలా చూడవలసిందని ఇటలీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు పామిరో టోగ్లియాటీ నేడు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ కోరారని రాయిటర్ ఎలిజిరి రాస్తున్నాడు

టోగ్లియాటీ 3½ గంటలసేపు ఈ సమావేశంలో ఉపన్యసించారు. ఇటలీపార్టీ అధికార పత్రిక అయిన 'యూనిటా'లో ఈ ఉపన్యాసపు పూర్తి పాఠాన్ని నేడు ప్రచురించారు

టోగ్లియాటీ తన ప్రసంగంలో నూడు అంశాలను పేర్కొన్నారట.

"స్టాలిన్ పొరపాటులనివయంలో ఆనాడు అందరూ వాటిని ఆమోదించి, అంగీకరించినట్లు ఒక కారణం ఏర్పడింది

అంటే ఈనాడు ఆ లోపాలను దుయ్యబడుతూన్న నాయకులే ఆనాడు ఆ పొరపాటులకు ఇంచుమించు సహ బాధ్యులని అర్థం చేసుకోవలసి వస్తుంది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీకీ, ఇతరదేశాల కమ్యూనిస్టు పార్టీలకు మధ్య సంబంధాలను గురించి ఇప్పుడు "నూతన దృక్పథం"తో ఆలోచించాలి

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి సోవియట్ పార్టీ అనుభవం ఒక్కటే ఏకైక మార్గదర్శకం కానక్కరలేదు కొత్త దారులు తొక్కుతూన్న అనేక కేంద్రాలనూ, ఆయా పార్టీల జాతీయసమస్యలనూ ప్రపంచకమ్యూనిస్టు ఉద్యమం లెక్కలోకి తీసుకోవలసిఉంటుంది

"ప్రజల్లోనే వివిధ వర్గాలతో ఇటలీపార్టీ సర్వదా సంబంధాలు పెట్టుకుంటూ ఉండాలి"

సోషలిజం సాధనను లక్ష్యంగా పెట్టుకున్న కమ్యూనిస్టుపార్టీతో ఏకం కావడం అంటే రైతు, కార్మిక, ఏదో ఒక వృత్తిలో ఉన్న పట్టణ మధ్యతరగతి వర్గాల్లో ఎవ్వరికీ కూడా ఏలాంటి భయమూ లేకుండా ఉండేందుకు పార్టీ శ్రద్ధవహించాలి.

శ్రీనగర్‌లో జరుగుతున్న అఖిల భారత విద్యావేత్తల గోష్ఠి ముగిసింది

'అన్నితప్పులకూఒకే వ్యక్తి బాధ్యుడు కాడు'

అమెరికన్ కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

న్యూయార్క్, జూన్ 26

సోవియట్ యూనియన్‌లో గతంలో జరిగిన పొరపాట్లన్నింటికీ, స్టాలిన్‌నే నిందించడం భావ్యంకాదని అమెరికన్ కమ్యూనిస్టుపార్టీ జాతీయ కమిటీ నేడొక ప్రకటనలో పేర్కొన్నది.

"సోవియట్‌లో సోషలిస్టు పురోగమనం విజయాలన్నింటికీ ఒక్క వ్యక్తే కారకుడని చెప్పడం ఎంత తప్పో, సోషలిస్టు సూత్రాల ఉల్లంఘనకు, పొరపాట్లకు ఒకేవ్యక్తి బాధ్యుడని చెప్పడం అంత తప్పే అవుతుంది" అని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

తమపార్టీ సోషలిజం స్థాపనకై కరణం కట్టుకొన్న అమెరికన్ కార్మికుల యొక్క స్వతంత్ర మార్క్సిస్టుపార్టీ అని ఈ ప్రకటనలో తెలిపారు సోషలిస్టు దేశాలలో మరి వివిధదేశాల మార్క్సిస్టుల మధ్య వుండవలసిన సంబంధాలగురించి ఇదివరలో తలపెట్టినటువంటి పొరపాటు అభిప్రాయాలను ఇప్పుడు పునఃపరిశీలన జరుపుకుంటున్నామన్నారు.

వివిధదేశాల మార్క్సిస్టుల మధ్య సంబంధాలు, ఆయాదేశాల ప్రజల జాతీయ ప్రయోజనాలకు, పురోగామి మానవాళి ఉమ్మడి ఆశయాలకు సేవ చేసే విధంగా ఉండాలని అభిప్రాయం కలిగిచ్చారు. ఈ సంబంధాలు ఆయా పార్టీలమధ్య సమానత్వాన్ని ప్రాతిపదిక చేసుకోవాలి, ఇతరులపై నుడుపు, ఏకైక మార్క్సిస్టుల సిద్ధాంతాలను గాని, కార్యాచరణనుగాని స్వేచ్ఛా పూర్వకంగా విమర్శించే హక్కు అన్ని దేశాలలో మార్క్సిస్టు పార్టీలకు వుండాలి అనికూడా తెలియజేశారు.

స్టాలిన్ పూజపై కృశ్చేవ్ ప్రసంగంలోని అంశాలు ఎంతబాధాకరమూ, భయంకరమూ అయినప్పటికీ, పార్టీ సమావేశాలలోనే వాటిని బయట పెట్టి వుండాలిఅనిఈప్రకటనలో అన్నారు

రాజకీయబాధితులకు భూములు

శ్రీ చంద్రమౌళి వివరణ

మద్రాసు, జూన్ 26

రాజకీయబాధితులకు భూములిచ్చే కార్యక్రమం మూడునెలల్లో ముగుస్తుందని ఆంధ్ర రెవెన్యూమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నేడిక్కడ అన్నారు.

అయితే రాజకీయబాధితులకుగాని, భూమిలేని పేదవాళ్ళకిగాని భూములను ఉచితంగా యివ్వడం సాధ్యపడదనీ, పట్టాపొందినవారు మార్కెట్ రేటుకంటే కొంత తగ్గించిన రేటు యివ్వవలసివుంటుందనీ అన్నారు రాజకీయ బాధితులకు అయిదెకరాల మాగాణి లేక పది ఎకరాల మెట్ట యిస్తామని, భూమిలేని పేదలకు పల్లం అయితే ఒకటి లేదా రెండు ఎకరాలు మెట్ట అయితే అయిదెకరాలు యిస్తారని అన్నారు.

మాకన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ బోర్డులో రెండు శాఖ లుంటాయనీ, ఒకటి తెలంగాణాకు మరొకటి ప్రస్తుత ఆంధ్రకు అని శ్రీ చంద్రమౌళి అన్నారు చివరకు రెవెన్యూబోర్డు ఒకటే శాఖలదని అన్నారు

అమెరికాకు నెహ్రూ ప్రయాణం వాయిదా

పైవ్యాఖ్యలు

న్యూయార్క్, జూన్ 26

అమెరికాకు నెహ్రూ యాత్ర వాయిదా పడడం గురించి అమెరికన్ పత్రికలు, రేడియోలు నేడు అత్యంత ప్రాముఖ్యత నిచ్చి వ్యాఖ్యానిస్తున్నాయి

అధ్యక్ష ఎన్నికలు జరగబోతూన్న సమయంలో నెహ్రూ రావడం రిపబ్లికన్ పార్టీకీ, దాని అభ్యర్థి అయిన ఐసెన్‌హోవర్‌కీ ఎంతైనా బలం అని మొదట్లో వ్యాఖ్యానించిన వర్గాలు నేడు చాల సంతోషిస్తున్నాయి. రిపబ్లికన్ పార్టీ ప్రతిష్ఠ ఈ వాయిదా వల్ల దెబ్బతిన్నదని ఈ వర్గాల వ్యాఖ్యానం.

కట్టుబడేశాలను తనవంక తిప్పుకోవానికి ఐసెన్‌హోవర్ చేసుకొన్న పథకంకూడా దీనివల్ల దెబ్బతిన్నదని రిపబ్లికన్ పార్టీ అనుకూల పత్రికల ఆందోళన తెలిబుచ్చాయి.

సోషలిస్టు ప్రజాస్వామ్యానికీ, న్యాయసూత్రాలకు, అంతర్జాతీయ తత్వానికీ ఈ విధంగా వక్రభాష్యాలు చేయడం 20 సంవత్సరాలపాటు ఎండు కొనసాగనివ్వకుండా చచ్చిందో, సర్వత్రా మార్క్సిస్టులు, సోవియట్ నాయకత్వమూ ప్రాథమికమైన పరిశీలన జరపవలసి వుందని పేర్కొన్నారు.

సహజీవనమే ప్రపంచ సహకారానికి మార్గం

రుమేనియా, యుగోస్లావియా నాయకుల చర్చల అనంతరం సంయుక్త ప్రకటన

బెల్‌గ్రేడ్, జూన్ 26

నిరాయుధీకరణ కోసం జరిగే కృషినంతటినీ యుగోస్లావియా, రుమేనియాలు బలపరుస్తాయనీ ఆ రెండు దేశాల తరపున జారీ అయిన సంయుక్తప్రకటనలో నేడు తెలిపారు.

మార్షల్ టిటో హయాంలో యుగోస్లావియా సందర్శన పూర్తి అయిన సందర్భంలో బుఖారెస్టులో నేడు ఉభయదేశాల వారు సంయుక్త ప్రకటన చేశారు రుమేనియా ప్రభుత్వ జాయకులకు టిటోకు మధ్య సంభాషణలు సౌహార్దభావ వాతావరణంలో జరిగాయనీ, ఈ ప్రకటనలో వెల్లడించారు

అన్ని దేశాలమధ్య శాంతియుత సహజీవనమే అంతర్జాతీయ సహకారాన్ని పటిష్టం చేయడానికి మార్గమనీ, ఉభయ ప్రభుత్వాలు నమ్ముతున్నట్లు తెలిపారు నిర్నిబంధమైన వాణిజ్యం' విస్తృతమైన సాంస్కృతిక సంబంధాలు వివిధ దేశాలమధ్య, అవగాహన పెంపొందడానికి తోడ్పడు తాయన్నారు

కొనసాగుతున్న దేశాలకు సహాయత్వ ప్రాతిపదికపై ఐ రా. స. పరిధిలోబడి, ఆర్థిక సాంకేతిక సహాయం చెయ్యడాన్ని తాము బలపరుస్తున్నామన్నారు.

ఉభయ దేశాల కమ్యూనిస్టుపార్టీల మధ్యకూడా ఒక ఒప్పందం కుదిరింది.

రుమేనియాలో శ్రీ రాధాకృష్ణన్

లండన్, జూన్ 26

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ నేటిమధ్యాహ్నం విమానంలో రుమేనియా రాజధాని బుఖారెస్టు చేరారు రుమేనియా ప్రభుత్వ జాయకులు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు

రుమేనియా జాతీయగీత ఉపాధ్యక్షునితో కలిసి శ్రీ రాధాకృష్ణన్ సైనిక విద్యాసాన్ని తిలకించారు ఈ సందర్భంలో భారత, రుమేనియన్ జాతీయ గీతాలను గానంచేశారు

బాలబాలికలు శ్రీ రాధాకృష్ణన్‌కు పూలగుత్తులు అందించారు. స్వాగత ఉపన్యాసాలు పూర్తిఅయినతర్వాత, ఆయనను బసకు తీసుకెళ్లారు.

కేప్ నగరం నుంచి బయలుదేరే ముందు శ్రీ రాధాకృష్ణ అక్కడ ప్రజలద్వారా సెలవు తీసుకుంటూ, ఈ ప్రయాణంలో అభిప్రాయభేదాలు మిక్కుటంగా వుంటాయని, అందులో వివిధ దేశాల ఒకరికొకరు సన్నిహితంతో, ఒకరితో అర్థం చేసుకోడం అవసరమని అన్నారు

భారత సోవియట్ దేశాలమధ్య మైత్రి ప్రపంచశాంతిని కాపాడ్డంలో తనపాత్ర కలిగిస్తుందని ఆశిస్తానన్నారు

కేప్ నగరంలో కాసేపటి క్రిందట రెండు రోజులు పరమానందకరంగా వున్నదనీ, యుగోస్లావ్ ప్రజలు, సోవియట్ ప్రజలు భారత ప్రజల పట్ల ఆదరాభిమానాలు కలిగివున్నట్లు తెలుసుకున్నానని అయన వెళ్ళారు'

కెనడా మంత్రులతో నెహ్రూసంభాషణలు

లండన్, జూన్ 26

విక్టోరియా పతకం పొందినవారు తమకోసం లండన్‌లోనిహైడ్ పార్కులో జరిపిన 'పెరేడ్'ని భారత ప్రధాని నెహ్రూ, ఆయన కుమార్తె ఇందిరా గాంధీలు తిలకించారు. ఈ పెరేడ్ సందర్భంలో బ్రిటిష్ రాణి ఎలిజిబెత్ తండ్రి స్వీకారం చేశారు.

ఈ పెరేడ్‌లో 11 మంది భారతీయులు కూడా పాల్గొన్నారు.

ప్రధాని నెహ్రూ నేడు తన విడిదిలో కెనడా ప్రధాని లూయి సెంట్ లారెంట్‌కీ, కెనడా విదేశాంగ మంత్రి లెస్టర్ పియర్సన్‌కు విందుచేశారు.

ఆ విందు సందర్భంలో వారు ప్రపంచ సమస్యలనుగురించి ఇష్టాగోష్ఠిగా మాట్లాడుకున్నారు.

నిన్నరాత్రి మాంట్రియాల్ కెనడా మంత్రులు నెహ్రూనీ, ఇందిరాగాంధీనీ, విజయలక్ష్మినీ కాపుకు ప్రకటనకు తీసుకువెళ్ళారు.

మాస్కోలో "పెకింగ్ హోటల్"

మాస్కో, జూన్ 22

"పెకింగ్ హోటల్"అని పేరుగల ఇక్కడ ఒక సుందరమైన హోటల్ ప్రారంభించబడింది.

మయకోవస్కీ వీధిలో నున్న ఈ హోటల్‌లో 210 సింగిల్, డబుల్ రూములున్నాయి దానిలోని మూడు భోజనశాలల్లో వేయిమంది ఒకేసారి భోజనం చేయవచ్చు. ఇందులో ఒక భోజనశాలనుపైనుంచి ప్రత్యేకంగా వచ్చిన చిత్రతారలు పైకా సంప్రదాయంలో అలంకరిస్తారు.

గఫార్ ఖాన్ పై కేసు వాయిదా

కరాచీ, జూన్ 26

పశ్చిమ పాకిస్తాన్‌లో దుంగాగాలీ అనేచోట నేటి ఉదయం ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ విచారణ ప్రారంభమైంది. ఒక అరగంట విచారణ జరిగిన తర్వాత జూలై 11 కి వాయిదా వేయబడింది.

అబ్దుల్ గఫార్‌ఖాన్ ప్రభుత్వంపై విశ్వాసాన్ని కోల్పోతున్నాడని, వివిధవర్గాల మధ్య విద్వేషాన్ని కలిగిస్తున్నారని ఆయనపై అభియోగాలు చేశారు.

నిందితునిపై వచ్చిన అన్ని కేసులలో ప్రభుత్వం కోర్టుకు సమర్పించిన పత్రాలను రేపటికి ఇవ్వాలని డిఫెన్సు న్యాయవాది కోరారు. లాహోర్‌లో న్యాయవాదులను గఫార్‌ఖాన్ సంప్రదించేందుకుమీలుగా కేసును పక్షం రోజులపాటు వాయిదా వెయ్యాలనికూడా కూడా కోరారు.

అంతట మేజిస్ట్రేటు ఈ రెండు అభ్యర్థనలను మన్నించి, కేసును జూలై 11 వరకు వాయిదా వేశారు.

పశ్చిమ పాకిస్తాన్ ఒక రాష్ట్రం కాంగ్రెసు సంఘం ఉండాలన్న వాదనను, తిరుగుబాటు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఉదయభాను బలపరచారు.

రు 150 ల బహుమానం

విశాఖ నేడు సోమవారం పాలకుంగ్రాం జాతీయ స్టేడియంలో విజయవాడపోయే బస్సా ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కబోయేముందుగా నా మనీ పర్సు పోయినది. అందులో రోజం మామూలు నూరు రూపాయలలోపు, రిజర్వు బ్యాంకు నోట రు 12,128/-ల చెక్కు తదితరములు కలవు. చెక్కు, కాగితములు తిరిగి యిచ్చిన వారికి పైబహుమతి యివ్వగలను.

టి. వి. యస్. రామారావు,
c/o నేషనల్ ఇంజనీరింగ్ వర్క్సు,
గాంధీనగరం, విజయవాడ-2

రు 50/- ల బహుమతి

ఘంటా వెంకటరామారావు 31-5-56 నుంచి కనపడుటలేదు. వయస్సు 18 సంవత్సరాలు. 3 అడుగుల ఎత్తు 4½ అడుగుల వెడల్పు. ఉంగరాల జుట్టు. ఇంద్రనీల రంగు. సామాన్య లావు. నెత్తి మీద చిన్న రంధ్రము కాలిమడమలమీద తెల్లని బొల్లిమచ్చ. కుడిచేతి చూపుడు వ్రేలికి చెయ్యగోడు వచ్చింది. నీలిరంగు అఫ్ షర్టు, కొద్ది పల్లని నిక్కరు వున్నాయి. అప్పగించిన వారికి ఖర్చులు, రు 50/- ల బహుమతి యిస్తాను.

పెద్దబాబా! నీవు ప్యారయిపోవు. నిన్ను కొట్టను, తిట్టను మీ అమ్మ తెలంగాణలో మంచము పట్టినది దబ్బు కాకపోతే వుంటే ఉత్తరం వ్రాయి తండ్రిగారు ఒక్క క్షణంకూడా ఆలస్యం కాకూడదు.

ఇట్లు,
(తండ్రి) ఘంటా వేంకయ్య,
కైకలూరు, కృష్ణాజిల్లా.

పక్షవాతములకు
భూమ్మా జవేంద్ర
పరాలసిస్ స్పెషలిస్టు
గిలుయి
బస్సు రోడ్డు ★ ఇబ్బుబ్ రోడ్డు
తెనాలి ★ మద్రాసు 10



విజయవాడ	— జైహింద్	కాకినాడ	— సినిమా మెజస్టిక్	గుడివాడ	— శ్రీనివాస	సికింద్రాబాద్	— రాజేశ్వరి
విశాఖపట్టణం	— పూర్ణా	భీమవరం	— మారుతీ	అనకాపల్లి	— జైహింద్	హైదరాబాద్	— కమల్
రాజమండ్రి	— మినర్వా	ఏలూరు	— పాండురంగ	నిడదవోలు	— వీరభద్రా	హైదరాబాద్	— రహత్ మహల్
నెల్లూరు	— శేష్‌మహల్	మచిలీపట్నం	— మినర్వా	కర్నూలు	— టాండ్	బెంగుళూరు	— గీతా
గుంటూరు	— కృష్ణమహల్	తెనాలి	— వెంకటేశ్వర	కడప	— రామకృష్ణా	బెంగుళూరు	— మినర్వా
విజయనగరం	— పూర్ణా	శ్రీకాకుళం	— రామకృష్ణా	వరంగల్	— రాజరాజేశ్వరి	మైసూరు	— ప్రభుదేవ

28-6-56 నుండి బళ్ళారి మువారక్

త్వరలో:— అనంతపురం - రఘువీర్ అమలాపురం - కమలేశ్వర చీరాల - గోపాలకృష్ణ

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రచురణకర్త — కాట్రగడ్డ రాజగోపాలరావు — ముద్రణ స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, బకింగ్‌హాం పేట, విజయవాడ. సంపాదకవర్గం — మోటూరు హనుమంతరావు, [అధ్యక్షులు] కంభంపాటి సత్యనారాయణ, కాట్రగడ్డ రాజగోపాలరావు